


# వార్త మిర్రర్

ఆదివారం,
ఏప్రిల్ 28, 2024

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్రలు



పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం

అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం

400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర

మీడియా సమావేశంలో సిఎం రేవంత్

హైదరాబాద్ - 2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందని . ఈలోగా భారత్‌ను రిజర్వేషన్ రహిత హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. . ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.

హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, 400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని ఆరోపించారు. తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. ఆరెస్సెస్ భావజాలం మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. . రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు. కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం

మిగతా 2 లో



# ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను కాపాడాం

మా పథకాలు అమలు చేయకుండా చతికిల

అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకున వెళ్లాం

నాగర్‌కర్నూలు ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు.

నాగర్‌కర్నూల్,ఏప్రిల్27 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహాసముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు

మిగతా 2 లో

# కాళేశ్వరంపై విచారణకు పిలిస్తే తప్పేముంది

వివరాలు తెలుసుకోవాలంటే చెబుతారు

కొన్ని విషయాల్లో మోదీని నమ్మి మోసపోయాం

అనవసరంగా నోట్ల రద్దుకు మద్దతు ఇచ్చాం

బీఆర్ఎస్ 8నుంచి 9 సీట్లు సాధిస్తుంది

మీడియాతో చిట్‌చాట్‌లో కెటిఆర్ వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్27 : కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదంటూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీజేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. అయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉదదెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు



# నాణేనికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మ బొరుసులు

చీకటి ఒప్పందాలతో నన్ను ఓడిం చాలని కుట్రలు

మంత్రి పొన్నం తిట్లను దీవెనలుగా భావిస్తా

ఓటుకు నోటుతో గెలవాలని కాంగ్రె స్ విశ్వప్రయత్నం

పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో జరిగిన అరాచకాలను వివరించండి

బోయినిపల్లి పన్నా ప్రముఖ్ ల భేటీలో బండి సంజయ్ వ్యాఖ్యలు

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతామనే భయంతోనే మంత్రి పొన్నం ప్రభాకర్ తనను వెధవ అంటూ దూషిస్తున్నా రని బీజేపీ జాతీయ ప్రధాన కార్య దర్శి, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. పొన్నం తిట్లు దీవెనలుగా భావిస్తున్నానని చెప్పారు. పొన్నం వెధవ అంటే తన దృష్టిలో 'వెయ్యేళ్లు ధనికుడిగా వర్ధిల్లు" అని అర్థమని చెప్పారు. ఓడిపోతామని తెలిసి ఓటుకు రూ.వెయ్యి ఇచ్చి గెలవాలని కాంగ్రెస్ అభ్యర్థి యత్నిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రతి ఇంటికీ వెళ్లి 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ చేసిన మోసాలతోపాటు గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేసిన ద్రోహాన్ని వివరించి బీజేపీకి ఓటేయించాలని కోరారు. బోయినిపల్లి మండలానికి వచ్చిన బండి సంజయ్ మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభతో కలిసి పార్టీ పన్నా ప్రముఖుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. దేశమంతా

మిగతా 2 లో

# పదేండ్లలో చేయలేని పనులను 3 నెలల్లో చేయమనడం హాస్యాస్పదం

మోసం చేయడంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే

దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ సంపదను కొల్లగొడుతున్నారు

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ ఆరోపణలు



యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 27 : మోసం చేయడంలో బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రజల సంపదను కొల్లగొట్టారని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ పాలనలో ప్రజలకు చేసిందేమి

మిగతా 2 లో

# రాజీనామా లేఖతో రేవంత్ రాలేదేం?

స్పీకర్ ఫార్మాట్‌లోనే నా రాజీనామా : హరీశ్



సిద్దిపేట ఏప్రిల్ 27 : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను టచ్ చేసుడు కాదు, ఆరు గ్యారెంటీలను టచ్ చేసి ప్రజలకు అందించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. నాడు

మిగతా 2 లో

# ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదం

## లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బీరప్ప









బాలాపూర్, వార్త మిర్రర్ : ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బీరప్ప అన్నారు. అటువంటి వైద్య శిబిరాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ గీతాంజలి జిల్లెల్ గూడ మరియు టీవీ మెడిసిటీ హాస్పిటల్స్ వారి సంయుక్త అధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హరినరాయన్ భట్టాడ్ , 2nd గవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి , రీజనల్ చైర్పర్సన్ ప్రభాకర్ రెడ్డి , జోనల్ చైర్ పర్సన్ బీరం రాజేశ్వర్ రెడ్డి , లైన్స్ క్లబ్ జిల్లెల్ గూడ గీతాంజలి క్లబ్ ప్రెసిడెంట్ హరిబాబు , లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ బీరప్ప , డైరెక్టర్ శ్రీలత , డి ఎన్ సతీష్ , 16వ డివిజన్ కార్పొరేటర్ లయన్ ఏనుగుల అనీల్ కుమార్ యాదవ్ , లయన్ వెంకటేష్ , లయన్ కిషోర్ రెడ్డి , లయన్ వెంకట్ రెడ్డి , లార్డ్స్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. నిపులైన డాక్టర్ లతో సుమారు 300 మంది వైద్య పరీక్షలు చెయించుకున్నారు .



## వివాహ మహెూత్సవంలో పాల్గొని సుష్మ - సాయికిరణ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సాగర్ రింగ్ రోడ్ లో కే,కే గార్డెన్ లో వాటర్ ట్యాంకర్ కాంట్రాక్టర్, గంట మల్లేష్ - లక్ష్మి కూతురు సుష్మ- సాయికిరణ్ వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించిన ,వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, మొగిలి లక్ష్మణ్ సాగర్, రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్ ,.కల్లెట్ల అనిల్ సాగర్ ,గంటా వెంకటయ్య, తదితరులు వివాహ మహెూత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

## 400 స్థానాల్లో గెలిస్తే రిజర్వేషన్లు రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర: రేవంత్ రెడ్డి



400 లోక్ సభ స్థానాల్లో గెలిస్తే ఎవరి అవసరం లేకుండా రిజర్వేషన్లను రద్దు చేయవచ్చుననేది బీజేపీ కుట్ర అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. శనివారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తాము కేంద్రంలో అధికారంలోకి వస్తే బీసీ జనాభాను లెక్కించి రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీలకు సరైన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. 2025తో ఆరెస్సెస్‌ను స్థాపించి వందేళ్లవుతుందన్నారు. ఈలోగా భారత్‌ను రిజర్వేషన్ రహిత... హిందూదేశంగా మార్చాలని ఆరెస్సెస్ ఎప్పుడో చెప్పిందన్నారు. ఇందుకోసమే బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బలహీనవర్గాలపై మోదీ, అమిత్ షా సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. అరెస్సెస్ భావజాలం... మనువాదభావజాలం కోసం బీజేపీ 400 సీట్లు కోరుతోందని మండిపడ్డారు. రిజర్వేషన్లను రద్దు చేసి హిందూ దేశంగా మార్చాలనేది బీజేపీ కుటిలయత్నమన్నారు. బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే జనాభా లెక్క కావాలని... అందుకు కాంగ్రెస్ సిద్ధమన్నారు. కానీ ఏదో రకంగా రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. కాంగ్రెస్ ప్రశ్నలకు మోదీ, అమిత్ షాలు సమాధానం చెప్పడం లేదన్నారు. రిజర్వేషన్లు రద్దు చేస్తామంటే కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ ఒక్క మాట మాట్లాడటం లేదని విమర్శించారు. కేసీఆర్ కూడా రిజర్వేషన్ల రద్దు అంశంపై మాట్లాడటం లేదన్నారు. జైల్లో ఉన్న బిడ్డ కోసం బీజేపీకి సహకరిస్తున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ పార్టీకి, పోవాలంటే బీజేపీకి ఓటు వేయాలన్నారు.

## వాట్సప్‌లో మారిన రంగులు.. కారణం అదేనంటూ

ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సప్ మరో అప్‌డేట్‌తో యూజర్లను అలరించింది. నిన్న మొన్నటి వరకు వాట్సప్ యాప్ మొత్తం బ్లూ కలర్ థీమ్‌లో ఉండేది. ఇప్పుడు దాని స్థానంలో గ్రీన్ ఇంటర్ ఫేస్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రశాంతత, స్థిరత్వం, ఇన్స్పిరేషన్‌కు మారుపేరైన బ్లూ కలర్‌ను స్థానంలో గ్రీన్ కలర్ ఇంటర్ ఫేస్‌ను ఎందుకు అందుబాటులోకి తెచ్చిందా అని యూజర్లు చర్చించుకుంటున్నారు. వాట్సప్ మాతృసంస్థ మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ యూజర్లకు ఆధునిక, కొత్త అనుభవాన్నిఅందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తద్వారా వినియోగం సైతం మరింత సులభతరం కానుందన్నారు. ఇక, ఇంటర్ పేస్, రంగులు, చిహ్నాల రంగుల్ని సైతం మార్చినట్లు వాట్సాప్ ఓ ప్రకటనలో తెలిపింది. రంగు మార్పు కంటే వాట్సప్ వినియోగించే యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మరింత మెరుగు పరిచేందుకు యాప్‌లో మార్పులు చేపట్టినట్లు వాట్సప్ వెల్లడించింది. దీంతో పాటు వాట్సప్ తన మెసేజ్ కీబోర్డ్‌లలో కొన్ని పదాలను క్యాపిటలైజ్ చేసింది. కొంతమంది వినియోగదారులు ఆన్‌లైన్, టైపింగ్ మొదటి అక్షరాలను క్యాపిటలైజ్ చేసిన మార్పును గమనించారు. ఆండ్రాయిడ్ మరియు %ఱూ% రెండింటిలోనూ గమనించిన ఈ మార్పు ఆన్‌లైన్‌లో ముఖ్యమైన చర్చలకు దారితీసింది.

## ప్రజలు కేసీఆర్‌నే కోరుకుంటున్నారు: కేటీఆర్



హైదరాబాద్: రాబోయే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అలాగే, తమను ఎవరెంత కించపరచినా కుంగిపోమని చెప్పు కొచ్చారు. ఎన్నో పోరాటాలతో, లక్ష్యంతో తెలంగాణ సిద్ధించిందని గుర్తు చేశారు. కాగా, నేడు బీఆర్ఎస? పార్టీ ఆవిర్భావ దినోత్సవం. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. అనంతరం, కేటీఆర్ మాట్లాడుతూ.. 'ప్రజాస్వామ్య ప్రక్రియలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత కేసీఆర్ పార్టీని ఏర్పాటు చేశారు. ఎన్నో పోరాటాలతో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ కృషి చేశారు. కుట్రలు, ప్రలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని చూశారు. కేసీఆర్ నాయకత్వంలోనే రాష్ట్రం, రాష్ట్ర అభివృద్ధి సాధ్యం అని 2014లో ప్రభుత్వం వచ్చింది. ఎన్నో సమస్యల పరిష్కారం కోసం పార్టీ, ప్రభుత్వం రెండు పని చేశాయి. రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రంలో మహారాష్ట్రలో కూడా పార్టీ విస్తరించింది. కానీ, దురదృష్టవశాత్తూ 2023 ఎన్నికల్లో ఓటమి పాలయ్యాం. ఇప్పుడు ప్రజలు మళ్లీ కేసీఆర్‌నే కోరుకుంటున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. ఎవరెంత కించపరిచినా మేము కుంగిపోము. 24ఏళ్లలో మాకు ఇచ్చిన గౌరవం, అభిమానానికి ధన్యవాదాలు. వందల మంది రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు వదిలారు. మీ స్ఫూర్తితో మేము ముందుకు వెళ్తాము' అని వ్యాఖ్యలు చేశారు.

## 271 నామినేషన్ల తిరస్కరణ




హైదరాబాద్: లోక్‌సభ అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ శుక్రవారం రాత్రి ముగిసింది. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాల పరిధిలో మొత్తం 893 మంది నామినేషన్లు దాఖలు చేయగా, 271 మంది అభ్యర్థుల నామినేషన్లను పరిశీలన అనంతరం అధికారులు తిరస్కరించారు. 622 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు 29తో ముగియనుంది. తిరస్కరణకు కారణాలెన్నో: నామినేషన్ పత్రా ల్లోని అన్ని కాలమ్స్ పూరించాల్సి ఉండగా, కొందరు అభ్యర్థులు కొన్ని కాలమ్స్‌ను భర్తీ చేయకుండా వదిలివేయడం, పత్రాలపై కొన్నిచోట్లలో సంతకాలు చేయకపోవడం వంటి కారణాలతో చాలా మంది అభ్యర్థుల నామినేషన్లను తిరస్కరించారు. లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని కనీసం 10 మంది ఓటర్లు స్వతంత్ర అభ్యర్థులను ప్రతిపాదిస్తూ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయాల్సి ఉంటుంది. కొందరు స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు కూడా ప్రతిపాదించకపోవడంతో వారి నామినేషన్లను సైతం జిల్లా ఎన్నికల అధికారులు తిరస్కరించారు.

### మాజీ ఎంపీ మందా జగన్నాథంకు షాక్

నాగర్‌కర్నూల్: నాగర్‌కర్నూల్ ఎంపీ స్థానానికి బీఎస్పీ తరఫున మాజీ ఎంపీ మందా జగన్నాథం వేసిన నామినేషన్ తిరస్కరణకు గురైంది. ఇటీవల అధినేత్రి మాయావతి సమక్షంలో బీఎస్పీలో చేరిన ఆయన ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే బీఎస్పీకి సంబంధించి బీఫాం అందజేయకపోవడంతో నామినేషన్ తిర్కరణకు గురైరింది. నామినేషన్ పత్రాల్లో నో అబ్జెక్షన్‌పత్రం అందజేయకపోవడం, గడువులోగా సమర్పించాల్సి ఉన్నా సమర్పించకపోవడంతో నామినేషన్‌ను అధికారులు తిరస్కరించారు. అయితే బీఎస్పీ తరఫున మరో అభ్యర్థి యోసేఫ్ నామినేషన్ దాఖలు చేయడంతో పార్టీ బీఫాంను అతనికి అందజేసింది.



## 'ఇండియా' కూటమి ప్లాన్ ఇదే: ప్రధాని మోదీ

మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమిపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు అనేది ఇండియా కూటమి ప్లాన్ అని ఎద్దేవా చేశారు. అందుకు కర్ణాటక నమూనానే నిదర్శనం అని అన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం శివకుమార్ మధ్య రెండున్నరేళ్ల చొప్పున పంచారని ప్రధాని మోదీ వివరించారు. ఇదే విధానాన్ని ఇండియా కూటమి దేశమంతా అమలు చేస్తుందని ఎత్తిపొడిచారు. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష కూటమికి మూడంకెల సీట్లు కూడా రావని అన్నారు. అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోయినా ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు పాలించాలన్న ఆలోచన మాత్రం ఉందని ఎద్దేవా చేశారు. ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాలతో కాంగ్రెస్ దిగజారిపోయిందని మోదీ విమర్శించారు.



## జగన్ చేతులెత్తేశాడు... ఆ మేనిఫెస్టోలో ఏమీ లేదు: కోవూరు సభలో చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు నెల్లూరు జిల్లా కోవూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఇటీవలే టీడీపీలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి దంపతుల తరఫున ప్రచారం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తుండగా, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రశాంతి రెడ్డి పోటీ చేస్తున్నారు. కోవూరు సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ, ఈసారి ఎన్నికల్లో కూటమి విజయం సాధించడం ఖాయం, సైకో జగన్ మోహన్ రెడ్డి ఇంటికి పోవడం ఖాయమని అన్నారు. దానికితోడు ఇవాళ మేనిఫెస్టో అంటూ రాజీనామా కూడా చేసేశాడని, రాజకీయాలకు అస్త్రసన్యాసం చేశాడని ఎద్దేవా చేశారు. మన సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో వెలవెలబోయిందని, అందులో అసలేమైనా ఉందా అని ప్రశ్నించారు. యువతకు, రైతులకు, మహిళలకు ఏమైనా చెప్పాడా అని ప్రశ్నించారు. ఇక నా వల్ల కాదు, దోచుకున్నంత దోచుకున్నా, దాచుకున్నంత దాచుకున్నా... ఇప్పుడు చేతులెత్తేస్తున్నా అని చెప్పి చేతులెత్తేసిన వ్యక్తి జగన్ అని వ్యంగ్యం ప్రదర్శించారు. "ఇవాళ ప్రజాసేవ చేయాలని వచ్చిన వ్యక్తులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. సేవ ద్వారానే పేరు తెచ్చుకోవాలని వారు కోరుకున్నారు. కానీ ఇక్కడొక ఎమ్మెల్యే (నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి) ఉన్నాడు. తండ్రి చనిపోతే అతడ్ని నేనే ఎమ్మెల్యేగా చేశాను. ఆ విధంగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఈ నియోజకవర్గానికే ఒక సవాలుగా తయారయ్యాడు. ఆ సవాలుకు సరైన మెడిసిన్... ప్రశాంతి రెడ్డి గారు. రాజకీయం అంటే దోపిడీ అనేది జగన్, ప్రసన్నకుమార్ రెడ్డి సిద్ధాంతం. రాజకీయాలంటే సేవ, సమాజానికి మంచి చేయాలనేది వేమిరెడ్డి కుటుంబం సిద్ధాంతం.

## రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 లకు.. అమ్మ ఒడి రూ. 17 వేలకు పెంపు.. వైసీపీ మేనిఫెస్టోను విడుదల చేసిన జగన్!



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి, వైసీపీ చీఫ్ జగన్ శనివారం పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక చేయబోయే కార్యక్రమాలను, చేపట్టబోయే సంక్షేమ పథకాల జాబితాను వెల్లడించారు. కిందటి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ జగన్ ప్రసంగించారు. పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రధాన హామీలను సంక్షిప్తంగా మీడియా లైవ్ లో జగన్ ప్రజలకు వివరించారు. పెన్షన్ రూ.3,500 (రెండు విడతల్లో) పెంపు. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా అందిస్తున్న మొత్తాన్ని 8 విడతల్లో రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలకు పెంపు. అమ్మ ఒడి పథకం కింద అందిస్తున్న మొత్తాన్ని 2 వేలు పెంచి రూ. 17 వేలు అందజేస్తామని హామీ. వైస్సార్ రైతు భరోసా రూ.16 వేలు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు. వైఎస్సార్ కాపు నేస్తం లబ్దిదారులకు ఇప్పుడిస్తున్న రూ.60 వేలను నాలుగు విడతల్లో రూ.1.20 లక్షలకు పెంచుతామని వెల్లడి. ఈబీసీ నేస్తం కింద ఇప్పుడిస్తున్న రూ. 45 వేల మొత్తాన్ని రూ.1.05 వేలకు పెంపు (నాలుగు దఫాల్లో). వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం.. అర్హులైన పేదవాళ్లకు ఇళ్లు. వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా, విద్యాకానుక పథకాల కొనసాగింపు. లారీ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లకు కూడా వాహన మిత్ర వర్తింపు.. రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా



## నిందితున్ని తక్షణమే అరెస్టు చేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ రోజు రాత్రి 10 గంటలకు రోడ్డుపైన వెళ్తున్న ఉదయ్ అనే వ్యక్తిని అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణ కులస్తుడైన ఓ వ్యక్తి దాడి చేసి కులం పేరుతో దూషించినట్లు పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు అయినది. అయినప్పటికీని నిందితున్ని అరెస్టు చేయకపోవడంతో ప్రెస్ మీట్ నిర్వహించామని తక్షణమే దాడి చేసి కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. అట్టి వ్యక్తితో ప్రాణ భయం ఉన్నది అని, మాపై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని ఇలాంటి చర్యలను ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కరంగుల వసంత కుమార్ అన్నారు. తక్షణమే చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరియు బాధితుడి కి అధికారులు న్యాయం చేయాలని మండల అధ్యక్షుడు రాజనాల మధు అన్నారు, ఈ కార్యక్రమంలో రామాజీపేట ఆలిండియా అంబేద్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## కారే రావాలంటున్నారు మనసారే కావాలంటున్నారు - కార్పొరేటర్ శాంతి

నాచారం, వార్త మిర్రర్, ఏప్రిల్ 27 :పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సావర్కర్ నగర్, బాబా నగర్, హనుమాన్ నగర్, రామ్ రెడ్డి నగర్, నాచారం విలేజ్, కౌండిన్య నగర్, కుమ్మర్బస్తీలలో గడపగడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా చేయడం జరిగిందిఈ ప్రచారంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది.ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకులని నమ్మవద్దని ఎన్నికలు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉండే నాయకులైన రాగిడి లక్ష్మారెడ్డి కారు గుర్తుపై ఓటు వేయాలని తెలియజేశారు. కార్పొరేటర్ బిఆర్ఎస్ పార్టీ నుండి ఉన్నారు. శాసనసభ్యులు కూడా బండారి లక్ష్మారెడ్డి ఉన్నారు ఎలాంటి సమస్యలు ఉన్న ఎలాంటి అభివృద్ధి పనైనా తక్షణమే చేయగలిగిన సమర్థులు కాబట్టి వారికి మద్దతు తెలిపి కారు గుర్తుపై ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని పార్లమెంటుకు పంపాలని కోరారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బాబా నగర్ లో జెండా ఆవిష్కరించిన అభ్యర్థి సతీమణి రాగిడి రజిని రెడ్డి. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ఉద్యమకారులు మహిళా నాయకులు కాలనీ సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీశ్రీ నాగదేవతా రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27 శ్రీశ్రీశ్రీ నాగదేవతా రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఉదయం పంచామృత అభిషేకం, అలంకరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిదంగా విఘ్నేశ్వర పూజ స్వస్తివచనం, కలశస్థాపన, మండపరాధన, ఆవాహన పూజ, శ్రీదుర్గాసప్త శతీ చండి హోమం, పూర్ణాహుతి, అమ్మవారి మహానైవేద్యం, హారతి, మంత్ర పుష్ప తీర్థప్రసాద వితర వంటి కార్యక్రమాలను కన్నుల పండువగా చేపట్టారు. ఈ వేడుకకు వందలాది మంది మహిళలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షురాలు చాడ ఉమాదామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుజాత భూమారావు, కోషాధికారి ఉమారాణి, ఆర్గనైజర్లు కవిత, మంజుల, జూపల్లి నరేష్, శ్రీనివాస్ రెడ్డి, భూమారావు, బాలక్రిష్ణ, లక్ష్మణ్, రాంచందర్, వరప్రసాద్ పాటు పలువురు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పద్మారావు గౌడ్ గెలుపు కోసం లాలాపేట్ లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27.... సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపు కోసం తార్నాక డివిజన్ లాలాపేట్ లో ఎన్నిక ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన పాంప్లెట్లను ఇంటింటికి పంచుతూ పద్మారావు గౌడ్ గెలుపు కోసం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శైలజ,వనజ తోపాటు పలువురు మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

# యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

### రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం

### యాదవ సంఘం మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27యాదవులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని యాదవ సంఘం మండల అధ్యక్షులు వాసరి రవి యాదవ్,ప్రధాన కార్యదర్శి లాల్చావుల రాజేష్ యాదవ్ అన్నారు.రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన భూషణ వేణి శ్రీనివాస్ యాదవ్,లలిత ల కుమార్తె భూషణ వేణి వైష్ణవి స్థానిక మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసించి ఎంపీసీ లో1000 మార్కులకు గాను 983 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది.దీనికి గాను మధ్య తరగతి కుటుంబం లో పుట్టి ఇటిక్యాల ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాలలో విద్యనభ్యసించి గ్రామ,మండల,జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో ఇనుమడింప చేసిన వైష్ణవి ని రాయికల్ మండల యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.అనంతరం భగవద్గీతను అందజేసి విద్యార్థినీ నీ అభినందించారు.విద్యార్థినిని ప్రోత్సహించిన తల్లితండ్రులను,ఉపాధ్యాయులను ప్రశంసించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి ప్రభుత్వ విద్యా సంస్థలో చదివి రాష్ట్ర స్థాయిలో విద్యార్థిని రాణించడం శుభ పరిణామం అని,విద్యార్థులు,యువకులు ఆమెను ఆదర్శంగా తీసుకోనీ మంచి ఉన్నత హోదాలు పొందాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో యాదవ ఉద్యోగ సంఘ రాష్ట్ర నాయకులు వేల్పుల స్వామి యాదవ్,మండల నాయకులు ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,బుసనవెని శ్రీనివాస్ యాదవ్,బుసనవెని రమేష్ యాదవ్,బుసనవెని గంగరాజం ,కొక్కెర చంద్ర శేఖర్ యాదవ్,నల్ల గంగా రెడ్డి యాదవ్,కొక్కెర రాజు యాదవ్,నేతుల రాజేందర్ యాదవ్,ముక్కెర బీమయ్య యాదవ్,ఉపాధ్యాయులు ఏద్దండి నరేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి :: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

### ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి.




ములుగు, ఏప్రిల్ 27, వార్త మిర్రర్,దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యమము నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వేయడం అత్యంత ముఖ్యమని, ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడే ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలలో మన దేశం ఒకటని, ఓటును వినియోగించుకోవడం ద్వారానే ప్రజా ప్రభుత్వంలో ప్రజలు భాగస్వాములు అవుతారని, 100% పోలింగ్ జరిగినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యంగా పేర్కొనడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా పిడబ్ల్యుడి ఓటర్లు మహిళల కు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.దివ్యాంగులు, వయోవృద్ధులు, 85 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు హోం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించిందని తెలిపారు.జిల్లాలో 12 డి ద్వారా దరఖాస్తు చేసు కున్న ఓటరు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు.ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డ బ్లూ డి ఎస్ నోడల్ అధికారిని, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణ లత లెనినా, స్వీప్ నోడల్ అధికారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, సిడి పి ఓ మల్లీశ్వరి, స్వాతి, సీనియర్ సిటిజన్స్, దివ్యా%శీ%గులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలోత్ కవిత కి మతిభ్రమించిమాట్లాడుతున్నారు

**-బలరాం నాయక్ ని విమర్శించే స్థాయి అర్హత మాలోత్ కవితకు లేదు**

**-మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్**

**-ఓటమి భయంతో కారు పార్టీ నాయకులు కారుకూతలు కుస్తున్నారు**

**-ఎంపీగా గెలిచి ములుగు నియోజకవర్గానికి ఏమి చేసావు అని ఓట్లు అడగటానికి వస్తున్నావు**

**-మహబూబాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



ములుగు, ఏప్రిల్,27, వార్త మిర్రర్, శనివారం రోజు ములుగు జిల్లా కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మలోత్ కవిత ఎంపీ గా గెలిచి ములుగు నియోజక వర్గం లో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు అని గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడని మీరు కాంగ్రెస్ పార్టీ నీ మా అభ్యర్థిని విమర్శిస్తారా మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోయారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి మా నాయకులు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పోరాటాల ఫలితంగా ఈ రోజు గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల,ములుగు మున్సిపాలిటీ, మల్లం పెల్లి మండలం సాధించుకున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి వర్యులు సీతక్క ప్రత్యేక దృష్టి సారించింది సుమారు 300 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు భవనాలు, సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రజల ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 గ్యారంటీ లు అమలు చేశాం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తాం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఇష్టమున్నట్లు మాట్లాడితే ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గతం లో కేంద్ర మంత్రి గా సీతక్క ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు ములుగు ఏరియా హాస్పటల్ కు నిధులు నేషనల్ హైవే ఏటూరు నాగారం వేంకటా పురం మధ్య బ్రిడ్జి నిర్మాణం కస్తూర్బా స్కూల్స్,సబ్ స్టేషన్లు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అని కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం బలరాం నాయక్ కేంద్ర మంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వంజరి కులస్తుల సంక్షేమం,అభివృద్ధి కోసం సారంగ్ కృష్ణమూర్తి లవంగు సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27... తెలంగాణ వంజరీ సంఘం యాదాద్రి పాలకమండలి సభ్యులు,మాజీ కార్యదర్శి సారంగ్ కృష్ణ మూర్తి, ట్రస్టు బోర్డు సభ్యులు లవంగూ సత్యనారాయణ సంతాప సభ శనివారం తార్నాక లోని వంజరి సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అధ్యక్షులు కాలేరునరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్, సాల్వేరు ముత్తయ్య,కాలేరు విశ్వనాథం, సురేందర్ రామోజీ. ఆంజనేయులు. సత్యం కరిపే ప్రవీణ్, రాజు పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వంజరి కులస్తుల కోసం వారు చేసిన సేవలు మరువలేని అన్నారు.



### తార్నాక డివిజన్ కు చెందిన మైనార్టీ మహిళలు కాంగ్రెస్ లో చేరిక

### కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 27.... కాంగ్రెస్ ప్రజా పాలనకు, సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మేనిఫెస్టో ద్వారా చెప్పిన ఆరు గ్యారంటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆకర్షతులై నేడు తార్నాక డివిజన్ లోని వీసీ లాడ్జ్ బస్తీకి చెందిన పలు ముస్లిం మైనారిటీ మహిళలు, లాలాపేటకు చెందిన సీనియర్ నాయకులు కొమురయ్య.. జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## మైనార్టీలు హస్తం వైపే.! చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజారిటీ ఖాయం

### మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం షరీఫ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో మైనార్టీలంతా హస్తం వైపే ఉన్నారని. చామల కిరణ్ కుమార్ రెడ్డికి భారీ మెజార్టీ లభిస్తుందని తెలిపారు మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం షరీఫ్. మైనార్టీలు రాష్ట్రంలో అభివృద్ధి చెందాలంటే, ఆర్థికంగా మైనార్టీలు ఎదగాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వం కే సాధ్యమని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 6. గ్యారెంటీలను అమలు చేస్తూ, రైతు రుణమాఫీ ఆగస్టు 15న అమలు చేస్తుందని అన్నారు. మైనార్టీలకు ఇందిరమ్మ రాజ్యంలోని భద్రత, భరోసా,ఉంటుందని అన్నారు మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి రహీం షరీఫ్



## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై జగిత్యాల డీఎస్పీ విచారణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27ఈ నెల 24 న రాత్రి సమయంలో రామాజీపేట గ్రామానికి చెందిన హరీష్ రావు అనే వ్యక్తి తన బంధువుల పెళ్లి సందర్భంగా డిజె దగ్గర బంధువులతో సహా డ్యాన్స్ లు చేస్తుండగా, అటు వైపు వెళ్లిన మ్యాకల ఉదయ్ అనే వ్యక్తి ని ఆపి, చేతులతో కొట్టి, కులం పేరుతో దూషించినాడని ఉదయ్ ఫిర్యాదు ఇవ్వగా, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినది. దర్యాప్తు అధికారి అయిన జగిత్యాల డీఎస్పీ రఘు నేర స్థలాన్ని సందర్శించి సాక్షులను విచారించారని రాయికల్ ఎస్ఐ అజయ్ తెలిపారు.



# నీటి సమస్య పరిష్కరించండి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27రాయికల్ మండలంలోని 10 వ వార్డులో నీటి సమస్య అధికంగా ఉంది తాగేందుకు నిత్యవసరాలకు నీరు రావడం లేదు అని గతంలో రెండు రోజులకు ఒకసారి నీరు ఇచ్చేవారు ఇప్పుడు ఆ పరిస్థితి కూడా లేదు నీటి కొరతతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం కావున తక్షణమే నీటి సమస్య తీర్చాలని పురపాలక సంఘం కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ కు వార్డు వాసులు వినతిపత్రం సమర్పించారు. తక్షణమే సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాచకొండ సుమలత, రాజుబాయ్, పెగర్ల సత్తమ్మ, నాగమ్మ, భుర్ల అనసూయ, చాకలి కమల, రాజక్క, లక్ష్మి పాల్గొన్నారు.



## మిర్యాలగూడ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 27:- (వార్త మిర్రర్) నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం-13కు నియమింపబడ్డ రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ శనివారం మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలోకొన్ని పోలింగ్ కేంద్రాలు, ఈవిఎం స్ట్రాంగ్ రుంలను పరిశీలించారు. మాడ్గులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 40, 41, వేములపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 35, 37, మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 116, 122 మినా ఇంజినీరింగ్ కళాశాల, %శ్రీ% దామరచర్ల మండలంలోని రాళ్ళవాగుతండ గ్రామం పోలింగ్ కేంద్రం నెంబర్ 208 లను పరిశీలించారు. వీటితో పాటు వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం వద్ద ఏర్పాటు చేసి న ఎస్ఎస్టీ, చెక్‌పోస్టును కూడా పరిశీలించారు.మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంకు సంబంధించి మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయబడిన స్ట్రాంగ్ రూమ్‌ను, ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణ (డీఆర్‌సీ) కేంద్రాన్ని కూడ పరిశీలించారు. ఎక్కువ పోలింగ్ అయ్యేలా చూడాలని కోరారు. ప్రతి ఒక్క ఓటర్ కు స్లిప్పులు పంపిణి చేయాలని కోరారు. ఏర్పాట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మిర్యాలగూడ ఆర్డీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకృష్ణ తదితరులున్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కట్టల లింగస్వామి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఏప్రిల్ 27మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో నారాయణపురం మండలం సర్వేలు గ్రామం చెందిన కట్టలు లింగస్వామి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడు తూదేశాన్ని అప్పులల్లో ముంచి, మతాల పేరిట, దేవుళ్ళ పేరిట ప్రజలను విభజిస్తున్న బీజేపీ పార్టీని గద్దె దించే సత్తా ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉంది అందుకే లౌకికవాద, ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని ఆయన అన్నారు. ఆయనతో పాటు చేరిన వారిలో యువజన నాయకులు ఏర్పుల సాయి కుమార్,కట్టెల ప్రకాశ్, నవీన్ కుమార్, ప్రదీప్ ఉన్నారు. భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు..



## ప్రచారంలో జోరు పెంచిన సిపిఎం అభ్యర్థి జహంగీర్

### - వేలిమినేడు, నేరడ గ్రామాలలో ప్రచారంలో పాల్గొన్న సిపిఎం నాయకులు

### -జహంగీర్ కు ఆర్థిక సహాయం అందజేసిన బొంతల నర్సిరెడ్డి దంపతులు

వార్త మిర్రర్:చిట్యాల మండలం పలు గ్రామాలలో సిపిఎం అభ్యర్థి జహంగీర్ ప్రచారంలో పాల్గొన్నాడు ప్రచారంలో భాగంగా వెలిమినేడు అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం హెల్మెట్ గ్రామంలో సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న జహంగీర్ కు వెలిమినెడు గ్రామానికి చెందిన నర్సిరెడ్డి దంపతులు అభ్యర్థికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది మండలం ప్రచార కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, అరుణ జ్యోతి, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,మల్లం మహేష్, జిట్ట సరోజ, రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు మెట్టు నర్సింహా, పరమేష్, నెలికంటి నర్సింహా, కల్లూరి కుమారస్వామి, పంది నరేష్, కందగట్ల గణేష్,యం పి టి సి మెంబర్ దేశబోయిన స్వరూప దేశబోయిన లింగస్వామి, అరూరి శంభయ్య ,కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, గుడిసె లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# జెండా ఊపి కాంగ్రెస్ ప్రచార రథాల ప్రారంభం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, ఏప్రిల్ 27.ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించే ప్రచార రథాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్ రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చెన్నమనేని శ్రీనివాస్ రావు జంగిలి వెంకటి కాటిపల్లి శ్రీనివాసరెడ్డి కొమిరెడ్డి లింగారెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్



కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం మోర్తా లక్ష్మీనారాయణ పేస్ చైర్మన్ ఎలిశెట్టి ఎలిశెట్టి నాయకులు ఎంబెరి సత్యనారాయణ పుప్పాల ప్రభాకర్ కరుణాకర్ హమీద్ శోగ్రాభి అక్బర్ శివ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుని ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు: పి శ్రీధర్

## వేసవి సెలవులలో తల్లిదండ్రులు పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



వార్త మిర్రర్, మల్కాజ్‌గిరి :విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఫ్రొబెల్స్ గార్డెన్ పాఠశాల నిర్వాహకులు పి. శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో 2023- 24 సంవత్సరం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ ,విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గత 56 సంవత్సరాలుగా విద్యారంగంలో తమకు సుదీర్ఘ అనుభవం ఉందని తెలిపారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలతో విద్యను బోధిస్తామని తెలిపారు. వారికి ఇష్టమైన రంగంలో ప్రత్యేక శ్రద్ధతో విద్య బోధిస్తామన్నారు .ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.వేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలివేసవి సెలవులలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వేసవి సెలవులు వచ్చాయంటే విద్యార్థులు అల్లరిగా బయట తిరుగుతారని తెలిపారు. తల్లిదండ్రులను వారిని జాగ్రత్తగా గమనిస్తూ బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఫోన్లు ఇవ్వకూడదని, బయటకి వెళ్తే ఎవరైనా తోడుగా వెళ్లాలని, పిల్లలకు బైకులు, స్కూటీలు ఇవ్వకూడదని, క్వారీలు ,బావుల వద్దకు పిల్లలని వెళ్లనివ్వకూడదని సూచించారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటే తర్వాత మనం ఇబ్బంది పడమని శ్రీధర్ పేర్కొన్నారు.

# సుదర్శన క్రియ మానవాళి కి గొప్ప వరం

## సుదర్శన క్రియతో మానసిక ప్రశాంతత-

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు శ్రీనివాసరావు రాష్ట్ర కోఆర్డినేటర్



చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శనివారం మొదలైన యోగ, సుదర్శన క్రియ, మెడిటేషన్ చేయడం వల్ల ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షకుడు రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీనివాసరావు అన్నారు. శనివారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మనసును తన ఆధీనంలోకి తీసుకురావడమే సుదర్శన క్రియ అన్నారు. వర్తమానంలో పొందే ఆనందం కూడా ఈ క్రియలో భాగమన్నారు. ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్ ద్వారా హ్యాపీనెస్ ప్రతి ఒక్కరికి అందించాలని దృఢసంకల్పంతో ప్రతి ఒక్కరు ఆనందంగా ఆరోగ్యంగా జీవించాలని నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ వాలంటీర్ ఉమా గారిచే వామప్, యోగాసనాలు వేయించడం జరిగింది. ఈ సుదర్శన క్రియ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్స్



ఒత్తిడిని పారదోలి ఆచరణాత్మక చర్యలకు వీలు కల్పిస్తూ మన ఆరోగ్యాన్ని మరియు జీవశక్తిని పెంపొందిస్తుంది అన్నారు. దీని ద్వారా ధ్యానం మరియు ఉచ్ఛ్వాస నిశ్వాసలను చక్కగా పొందుతారు. శారీరక మరియు మానసిక బలహీనత నుండి విముక్తి చెందుతారన్నారు. ఎటువంటి రోగానైనా నయం చేసి శక్తి సుదర్శన క్రియకు ఉన్నదన్నారు. ఈ సుదర్శన క్రియ కార్యక్రమంలో కొనేటి యాదగిరి, ఏరుకొండ నరసింహ, బొడ్డు శీను, పాకాల దినేష్, పాకల సత్యనారాయణ, చెరుకు సైదులు, పట్ల జనార్ధన్, మర్రి రమేష్ బోయ స్వామి, పల్లపు నోవేందేర్, గంగాపురం వెంకన్న, మేడబోయిన శ్రీను, చెరుకు వెంకన్న, కురుపాటి లింగయ్య, బొంగు శంకరయ్య, బెలిజ దిలీప్, పల్లపు రాకేష్, పల్లపు సాయి, పల్లపు భగవాన్ పాల్గొన్నారు

# యువత మొత్తం మోడీ వెంటే - కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వార్త మిర్రర్ శంషాబాద్ దేశంలోని కోట్లాది మంది యువతీ యువకులంతా నరేంద్ర మోడీకి అండగా నిలిచారన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. శంషాబాద్ లోని వైఎన్ఆర్ గార్డెన్స్ లో శనివారం జరిగిన భారతీయ జనతా పార్టీ యువ మోర్చా యువ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ఎంతోమంది యువతీ, యువకులకు ఉపాధి మార్గాలు చూపిందని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు, ముద్రా లోన్స్ ద్వారా స్వయం ఉపాధి శక్తిని పెంపొందించిందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల యువతకు మార్గ నిర్దేశం చేసిన పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్ర మోడీ సర్కారును ఆ బాసు పాలు చేసేందుకు ప్రతిపక్ష పార్టీలు ఎన్నో కుట్రలు చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మోడీ వెంట యువత నిలబడాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మతతత్వ రాజకీయాలు చేస్తూ బిజెపిపై తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. నరేంద్ర మోడీ పాలనలో దేశ ప్రజలందరినీ కేంద్ర ప్రభుత్వం సమానంగా చూసిందన మైనార్టీలను ఆదుకున్నది బిజెపినే..దేశంలో ముస్లిం మైనారిటీలను ఆదుకున్న ఘనత నరేంద్ర మోడీ సార్ గారికి దక్కుతుందన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లో 31 శాతం, ముద్ర లోన్స్ లో 37 శాతం నిరుపేద ముస్లింలు లబ్ధిదారులుగా ఉన్నారని ఆయన చెప్పారు. భారతీయ జనతా పార్టీ కామన్ సివిల్ కోడ్ తీసుకురావడం ద్వారా దేశం మొత్తం ఒకే చట్టం పరిధిలోకి వచ్చిందని అన్నారు. ప్రపంచంలో మన దేశంలో తప్ప మరి ఏ దేశంలోనూ ఒక్కో మతానికి ఒక్కో చట్టం ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. నరేంద్ర మోడీకి పోటీగా నిలబడ లేకనే రాహుల్ గాంధీ కేరళలోని వయనాడ్ కు పారిపోయాడని ఆయన ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీ పిలుపునిచ్చినట్టుగా 400 ఎంపీ స్థానాలు బిజెపి గెలుచుకోబోతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి




ధీమా వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలోనూ 12 స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించబోతున్నారని ఆయన చెప్పారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తన వెంట నాలుగు లక్షల ముస్లిం మైనార్టీ ఓట్లు ఉన్నాయని సంబరపడుతున్నాడని ఆయనకు యువకులంతా తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్, ప్రధాన కార్యదర్శి గణేష్, కార్యవర్గ సభ్యులు ప్రేమ్ రాజ్, జంగయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల అధ్యక్షులు తరుణ్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు నందకిషోర్, వంశీ యాదవ్, రాహుల్ రెడ్డి, శివ తో పాటు పలువురు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# తార్నాకలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి ప్రచారం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 27... పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా కిషన్ రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ శనివారం తార్నాకలో కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి.. మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. పలు అపార్ట్మెంట్ల వాసులను.కాలనీవాసులను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి మూడవసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి అనూష, తార్నాక డివిజన్ అధ్యక్షురాలు సత్యవతి, తార్నాక అపార్ట్మెంట్ వాసులు శ్రీనివాస్,శశాంత్, రాజశేఖర్,రామ్మోహన్ రావు, కృష్ణరెడ్డి,దళిత కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి :: జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి

## ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి



తేదీ.27.04.2024 ములుగు జిల్లా. దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం లో పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలు 2024 స్వీప్ కార్యక్రమములో భాగంగా దివ్యాంగులు, వయోవృద్ధులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి అవగాహన కార్యమము నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం అనునది ఓటు హక్కు ద్వారా మాత్రమే సాధ్యమని, ఓటు హక్కు మన ప్రాథమిక బాధ్యత మరియు విధి అని రానున్న ఎన్నికల్లో సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి అంటే ఓటు వ 20:02, 27/04/2024ఠ% ం91 77990 65858: మాలోత్ కవిత గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి – బి ఆర్ ఎస్, పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబుకన్నాయిగూడెం, ఏప్రిల్ 27, వార్త మిర్రర్,శనివారంరోజు కన్నాయిగూడెం మండల కేంద్రంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత మాట్లాడారు ఈ కార్యక్రమంలో జిల్లా బి ఆర్ ఎస్ నాయకులు పోరిక గోవింద్ నాయక్ ప్రదీప్ బాబు మరియు మండల బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..

# ఓయూలో రెండవ రోజు కొనసాగిన జాతీయ సెమినార్




సికింద్రాబాద్,వార్త మిర్రర్ ఏప్రిల్ 27... ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగః డైమెన్షన్ అండ్ డైరెక్షన్స్ పై రెండు రోజుల జాతీయ సెమినార్ యొక్క 2 వ రోజు టెక్నికల్ సెషన్-2, "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ ప్రొఫెషన్" తో ప్రారంభమైంది. ఈ సెషన్కు ఉస్మానియా విశ్వవిద్యాలయం వాణిజ్య విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎ. పాట్రిక్ అధ్యక్షత వహించారు. సిఎ. ఎస్. రత్నాకర్, కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామర్స్ ఫ్యాకల్టీ మాజీ డీన్ ప్రొఫెసర్ కె. ఓంప్రకాశ్ ఇద్దరు వక్తలుగా పనిచేశారు. నిరంతర అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తు కోసం సుస్థిర అకౌంటింగ్ వృత్తి పద్ధతులలో వివిధ అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలను అవలంబించడాన్ని ఇరువురు వక్తలు నొక్కి చెప్పారు. దీని తరువాత సెషన్లో పేపర్ ప్రెజెంటేషన్లు జరిగాయి. సాంకేతిక సెషన్-3లో, "ఎమర్జింగ్ టెక్నాలజీస్ అండ్ సస్టైనబుల్ అకౌంటింగ్ రిపోర్టింగ్ ప్రాక్టీసెస్" చుట్టూ చర్చ జరిగింది మరియు కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ కె. రాజేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సెషన్లో ప్రొఫెసర్ బి. రమేష్, సిఎంఎ విజయ్ కిరణ్ అగస్త్య ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. వారు ఆదాయాల నిర్వహణ, నివేదికలలో అవకతవకలు మరియు స్థిరమైన అకౌంటింగ్ ప్రమాణాలు వంటి అంశాలను ప్రస్తావించారు, వీటిని కాగితం ప్రదర్శనల ద్వారా మరింత అన్వేషించారు. భోజన విరామం తరువాత, సెమినార్ ముగింపుకు ప్రొఫెసర్ సిహెచ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏంజియూ విసి గోపాల్ రెడ్డి, ఓయూ విసి యొక్క ఓఎస్డీ, ప్రొఫెసర్ బి. రెడ్డి నాయక్, ఐసిఎస్ఎస్ఆర్ . ఎస్ఆర్ సి గౌరవ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. అటువంటి సమకాలీన ముఖ్యమైన అంశంపై సెమినార్ నిర్వహించడంలో సెమినార్ కన్వీనర్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, సెమినార్ డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ డి. చెన్నప్ప చేసిన కృషిని వారు ప్రశంసించారు.

## మున్సిపల్ ఛైర్మన్ తిరునగర్ భార్గవ్ వర్గం కాంగ్రెస్ పార్టీలో చేరికను పరిశీలనలో ఉంచిన రాష్ట్ర నాయకత్వం



మిర్యాలగూడ, ఏప్రిల్ :-27 (వార్త మిర్రర్)అధికారమే పరమావధిగా పార్టీలు మారే వ్యక్తులను పార్టీలో చేర్చుకోవద్దని మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తలు కొద్దిరోజులుగా అభ్యంతరాలు నిరసనలు తెలుపుతున్న రాష్ట్ర నాయకత్వం శుక్రవారం హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో మిర్యాలగూడ మునిసిపల్ ఛైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్, 12 మంది కౌన్సిలర్లు, ఇద్దరు మాజీ ఛైర్మన్లు కాంగ్రెస్ పార్టీలో చేరారన్న వార్తలు టీవీల్లో, సోషల్ మీడియాలో రావడం వైరల్ కావడంతో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు, ఇటీవల భార్గవ్ వర్గం కాంగ్రెస్ పార్టీ చేరాలని మంతనాలు జరపడంతో తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భార్గవ్ రాకను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేసిన ఇవేవీ పట్టించుకోని రాష్ట్ర నాయకత్వం పార్టీలో చేర్చుకున్నారని వార్త తెలవడంతో ఆగ్రహంతో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఒక దశలో ముకుమ్మడిగా రాజీనామా చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, డి. స్కైల్యాబ్ నాయక్ వర్గాల మధ్య విభేదాలు మాని ముఖ్య నాయకులంతా ఏకమై ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని స్థానిక అందరు భార్గవ్ వర్గం చేరికకు నిరసనగా రాజీనామా చేయాలని అతను ఉంటే పార్టీకోసం పని చేయలేమని నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. చేరికపై ఎమ్మెల్యేను గాని డిసీసీ అధ్యక్షుడిని సంప్రదించక పోవడం దారుణమన్నారు. నాయకుల ఆందోళన, నిరసనను టీపిసీసీ వర్కింగ్ అధ్యక్షుడు, ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ లో ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తెలిపారు. భార్గవ్ చేరికపై రాష్ట్ర ఇంచార్జి మున్షితో చర్చించి చెబుతామని తొందర పడొద్దని గౌడ్ సలహా ఇవ్వడంతో సుమారు గంటన్నర సేపు ఉత్కంఠ నెలకొంది. అనంతరం మునిసిపల్ ఛైర్మన్ భార్గవ్, కౌన్సిలర్ల చేరికను పక్కకు పెట్టినట్టు వాట్సాప్ లో మహేష్ కుమార్ గౌడ్ లేఖ పంపడంతో శాంతించారు. సంబంధిత ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులను సంప్రదించే చేరికలుంటాయని లేఖలో పేర్కొనడంతో నాయకులు, కార్యకర్తలు శాంతించారు.తొలుత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గోడ దూకే నాయకులపై 60 ఫ్లెక్సీలు పట్టణ ప్రధాన కుడళ్ళలో వెలిసాయి. దూకే నాయకుల్లారా ఖబర్దార్ ఫ్లెక్సీలకు చెప్పుల దండలు వేసి పేడ కొట్టారు. కాంగ్రెస్ లోకి గట్టి బుద్ధి చెబుతామని హెచ్చారించారు.

# ప్రభుత్వ రంగాలను,రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### -కాలేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో ప్రజాధనం వృధా-

### -కాళేశ్వరం ముంపుకు బీజేపీ, బిఆర్ఎస్ లే కారణం-

### -సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి-



మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి వచ్చే నెలలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మత తత్వ బిజెపి పార్టీని ఓడించి,ఇండియా కూటమిలోని పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి కోరారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నివాసంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సంకే రవి మాట్లాడుతూ,మే 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో గత పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఓడించాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేస్తు వస్తుందనీ మళ్ళీ గెలిస్తే సింగరేణి సంస్థను ఆధాని, అంబానీ కంపెనీగా మార్చే కుట్రలకు పాల్పడుతుందని అన్నారు.అదేవిధంగా ఎల్ఐసి, ప్రభుత్వ బ్యాంకులను ప్రయివేట్ పరం చేయబోతుంది.భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు కోసం ప్రయత్నం చేస్తుంది. అధికారంలోకి వస్తే నల్లధనానంత బయటకు తీసి ప్రతి ఒక పేద కుటుంబానికి రూ.15 లక్షల రూపాయలు చెల్లిస్తామని చెప్పింది. నేటికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు నిరుద్యోగులకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తానని చెప్పింది. గడిచిపోయిన 10 ఏండ్లలో ఒక ఉద్యోగం ఇవ్వలేదు. బిఆర్ఎస్,బిజెపి కలిసే కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు.వీరి తప్పుడు ఆలోచన విధానాల మూలంగా మంచిర్యాల పట్టణంతో పాటు అనేక మండలాలు, గ్రామాలు ప్రతి ఏటా నీట మునిగిపోయి కోట్లాది రూపాయలు ప్రజలు నష్టపోయారు.దేశంలో మహిళలపై అత్యాచారాలు,హత్యలు పెరిగిపోయినఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇలాంటి దురదృష్టం పద్ధతుల అవలంబిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ను కూడా ప్రజలు ఓడించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమి లోని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను మంచిర్యాల జిల్లా ప్రజలు ఓట్లేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నేతకాని కుల సంఘం నేతలు, మాల మహానాడు నాయకులు, పలు కుల సంఘాల %ఎష్ట్ర% నాయకులు వెంకటస్వామి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించి, పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.

# నిర్దేశిత గడువులోపు పాఠశాలల పనులు పూర్తి చేయాలి



మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. శనివారం మండలంలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.అనంతరం మండలం లోని బొక్కలగుట్ట, శంకర్ పల్లి, చిర్రకుంట, సారంగపల్లి, పొన్నారం, మామిడిగట్టు గ్రామ పంచాయతీలను సందర్శించి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న మరుగుదొడ్లు, సంపు నిర్మాణం, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించి, మే 31లోపు పనులు పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఈ



కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సీసీ పరిపూర్ణ చారి, సంబంధిత విఓ లీడర్లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం మిర్యాలగూడకు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర -2

మిర్యాలగూడ, ఏప్రిల్ 27:-( వార్త మిర్రర్) రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు కోసం చెప్పట్టిన విజయసంకల్ప యాత్ర శనివారం మిర్యాలగూడ చేరుకుంది. రాజీవ్ భవన్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ, సహాయ సంస్థ ఛైర్మెన్ ముత్తినేని విరయ్య మాట్లాడుతూ వికలాంగులు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బిసి కులాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుంది అని అన్నారు. వీరయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చీలకూరి బాలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొలాగని వెంకటేష్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.సలీమ్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్, పెరికాకుల స్టాట్ అధ్యక్షులు మల్లికార్జునరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, పట్టణ ఉపాధ్యక్షులు సికిందర్, వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జిలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సగరుల హక్కుల కోసం.! పాదయాత్ర చేసిన ఉప్పరి శేఖర్ సగర, మార్క సురేష్ సగరులను సన్మానించిన ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి తెలంగాణ సగరుల హక్కుల కోసం, భాగ్యనగరం నుంచి భద్రాచలం వరకు, పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, ఒడిబియ్యాన్ని, పాదయాత్రగా వెళ్లి శ్రీరామచంద్ర కళ్యాణానికి సమర్పించిన, సగర సంఘం నాయకులు, సగర సంఘం యువజన సంఘం అధినాయకులను. అభినందించి, న తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ కమిటీ నాయకులు. శనివారం గచ్చిబౌలిలోని తెలంగాణ సగర సంఘం రాష్ట్రసమావేశ కార్యాలయంలో జరిగిన సమావేశం నిర్వహించి, సగరుల హక్కులను , రాష్ట్ర ప్రజలకు తెలియపరచి న . మన తెలంగాణ సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర యువజన అధ్యక్షులు మార్క సురేష్ సాగర్ లను. ఆత్మగౌరవ భావన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సగర జాతి ఖ్యాతిని పెంచే విధంగా 330 కిలోమీటర్లు పాదయాత్ర చేసి భద్రాచలం పుణ్యక్షేత్రంలో పట్టు వస్త్రాలను, ఒడిబియ్యాన్ని, ముత్యాల తలంబ్రాలని, సగర జాతి తరపున, అందజేసి, ఇది ఆనవాయితీగా కొనసాగాలని పిలుపునిచ్చిన, సగర సంఘం యువజన సంఘం అధినాయకులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు, అభివర్ణించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సగర ఆత్మగౌరౌభవన వెల్ఫే ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, కోశాధికారి దుంపల సమ్మయ్య సగర, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ట్రస్టు కమిటీ సభ్యులు హాజరయ్యారు.



## వివాహ మహోత్సవంలో పాల్గొని సుష్మ - సాయికిరణ్ నూతన వధూవరులను ఆశీర్వదించిన

వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్ యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసాగర్ రింగ్ రోడ్ లో కే,కే గార్డెన్ లో వాటర్ ట్యాంకర్ కాంట్రాక్టర్, గంట మల్లేష్ – లక్ష్మి కూతురు సుష్మ– సాయికిరణ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించిన ,వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, మొగిలి లక్ష్మణ్ సాగర్, రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ కల్లెట్ల నర్సింగ్ సాగర్ ,.కల్లెట్ల అనిల్ సాగర్ ,గంటా వెంకటయ్య, తదితరులు వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు



## ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులను చేయవద్దు

మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని కొంతమంది బడా వ్యాపారస్తులు పట్టణ మార్కెట్ ప్రాంతంలోని రిచ్ క్లాత్ దుకాణం సమీపంలో గల విద్యుత్ స్తంభాన్ని ముందుకు రోడ్డు మీదకు వేయాలని చూస్తున్నారని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని,ప్రజలకు ఇబ్బంది కలిగించే పనుల నిర్వహించవద్దని పలువురు వ్యాపారస్తులు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారుస్తులు మాట్లాడుతూ, ఆ స్థలంలో ఇప్పటికే రోడ్డు ఇరుకుగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తరచుగా ప్రమాదాలు సైతం అవుతున్నాయని తెలిపారు. విద్యుత్ స్తంభాన్ని ముందుకు తీసుకు రావడం వలన ట్రాఫిక్ సమస్య మరింత అధికమయ్య అవకాశం ఉండటంతో పాటు చిరు వ్యాపారస్తులకు సైతం ఇబ్బంది కలుగుతుందని వివరించారు. ప్రజలు , చిరు వ్యాపారస్తుల సమస్యపై సానుకూలంగా స్పందించి, ప్రజలు ఇబ్బంది కలిగించకుండా, విద్యుత్ స్తంభాన్ని యధావిధిగా ఉన్న చోటనే ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# కొండకల్ గ్రామంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..విజయం వైపు దూసుకెళ్తున్న హస్తం

శంకర్‌పల్లి: ఏప్రిల్27(వార్త మిర్రర్) శంకర్ పల్లీ మండలం కొండకల్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల గడపగడప ప్రచారంలో భాగంగా చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ శ్రీ పామేనా భీమ భరత్ గారు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను మరియు గ్రామ ప్రజలను కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి..,ఈ సారి ఎన్నికల్లో తెలంగాణా రాష్ట్రం లో మాదిరిగానే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ విజయ కేతనం ఎగరేస్తున్న నేపథ్యం లో అత్యంత భారీ మెజారిటీ తో చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గారిని పార్లమెంట్ కు పంపాల్సిన బాధ్యత ను ప్రతి కాంగ్రెస్ అభిమాని, కార్యకర్త, నాయకులు తీసుకోవాలని పిలుపు నిచ్చారు.గత పదేళ్లుగా ప్రజలను దోచుకున్న దుష్ట బీజేపీ పాలనను గద్దె దించి ప్రజా శ్రేయస్సు కోరే కాంగ్రెస్ కు ప్రజలు అధికారం కట్ట బెట్టడానికి సిద్ధంగా ఉన్న నేపథ్యం లో ప్రతి కార్య కర్త ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ లో అధికారం లోకి వచ్చిన మూడు నెలల నుంచి జరుగు తున్న సంక్షేమ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరి విలువైన ఓటును కాంగ్రెస్ వైపు మల్లించే దిశగా కటపడి పనిచేయాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత డెబ్బై ఏళ్ల లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ని సంక్షేమాన్ని నాశనం చేసి దేశాన్ని దివాళా తీయించిన బీజేపీ దుష్ట పాలనను అంత మొందించి , ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్ కు అధికారం లోకి తీసుకుని రావాలని పిలుపు నిచ్చారు. కొండకల్ గ్రామ మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల రమేష్ కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు



సభ్యులు సత్య నారాయణ రెడ్డి ,రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి , మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,కొండకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలక్ష్మన్, సర్పంచ్ లావణ్య కాశీనాథ్ గౌడ్, మహేందర్ రెడ్డి, కొండకల్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ వెంకట్ రాజు, మన్నె నర్సింలు, దయాకర్ రెడ్డి, మోత్కుపల్లి మహిపాల్, శ్రీకాంత్, హుస్సేన్, చిన్న, ప్రశాంత్, స్థానిక నాయకులు, సీనియర్ నాయకులు ,మహిళా నాయకురాలు బి బ్లాక్. అధ్యక్షులు ,కార్యకర్తలు, అభిమానులు ,గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

# కెసిఆర్ బస్సు యాత్ర తో రాష్ట్రంలో కాంగ్రెస్ ,బిజెపిలో కలవరం మొదలైంది

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షులు, కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభం కాగానే, బిజెపి ,కాంగ్రెస్ బాగోతం బయట పెట్టగానే, కాంగ్రెస్ బిజెపిలో కలవరం మొదలైంది అని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్. కెసిఆర్ ఉద్యమ నేత, బస్సు యాత్ర ప్రారంభం నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో ప్రకంపనలు మొదలయ్యాయని. అన్నారు, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీలలో కలవరం మొదలైందని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అబద్ధాల,6 గ్యారంటీలను, అమలు చేయలేకపోవడం. రైతు రుణమాఫీని వాయిదాలు వేయడంతో, కళ్యాణ లక్ష్మి తులం బంగారం స్కీముని నట్టేట ముంచడంతో, వృద్ధాప్య పింఛన్ 4000/ అందకపోవడం. నిరుద్యోగ భృతి జాడ లేకపోవడం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. బిజెపి విషయానికొస్తే, మతాన్ని ఆధారంగా చేసుకుని, రామాలయ నిర్మాణాన్ని ప్రజలకు చూపుతూ, మతతత్వాన్ని రెచ్చగొడుతూ ఓటు సంపాదించుకోవాలని చూస్తున్న, బిజెపిని తెలంగాణ ప్రజలు, ఈ ఎన్నికల్లో ఎండగడతారని తెలిపారు, యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్

# భువనగిరి పార్లమెంట్ పరిధిలోని సమస్యల పరిష్కారం కోసం సీపీఎం అభ్యర్థి ని గెలిపించండి - వేముల బిక్షం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోనీ పుల్లయ్య గూడెం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ఆద్వర్యంలో ఇంటింటికీ ప్రచారం చేయడమైనది, ఈ సందర్బంగా మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ, కులాలు మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య, వైద్యం, సాగు, త్రాగు, కార్మిక మరియు నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం ను నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్లమెంట్ లో వివిధ రాజకీయ పార్టీల నుండి పోటీ చేస్తున్న నాయకులందరూ ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకున్న మద్యం, డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని భువనగిరి పార్లమెంటు పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట విజయాలను స్మరిస్తూ మతతత్వ మరియు పెట్టుబడిదారీ వ్యవస్థల అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీలను ఓడించాలని రాజ్యాంగ



పరిరక్షణ కోసం సీపీఎం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భాష బోయిన బుగ్గయ్య బత్తిని లింగయ్య బత్తిని స్వామి చంద్రయ్య ఉడుతలయాకమ్మ అండాలు బత్తిని పూలమ్మ రామ నరసయ్య జయమ్మ వజ్రమ్మ పాల్గొన్నారు.



## కార్మికులకు వైద్య సేవలు అందించే ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలంటూ ఆసుపత్రి ఎదుట సిఐటీయూ ధర్నా

మిర్యాలగూడ, ఏప్రిల్ 27:-( వార్త మిర్రర్) కార్మికులకు వైద్య సేవాలందించే మిర్యాలగూడ ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మించి ఇవ్వాలని కోరుతూ సిఐటీయు ఆధ్వర్యంలో స్థానిక ఈఎస్ఐ డిస్పెన్సరీ ముందు సిఐటీయు ఆధ్వర్యంలో శనివారం ధర్నా జరిపారు. ఈ సందర్బంగా సిఐటీయు నాయకులు డి.మల్లేష్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల మంది కార్మికులు ఉన్నారని వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాలలో పనిచేస్తున్నారని చెప్పారు వీరందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సహకారంతో ఆయన హయాంలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో వేలాదిమంది కార్మికులు వైద్య సేవలు పొందుతున్నారని అద్దె భవనాల్లో కొనసాగడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత 19 నెలలుగా భవనం అద్దె చెల్లించకపోవడంతో భవనం యజమాని తాళం వేసి చేయాలని దీనివలన కార్మికులకు వైద్య సేవలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్ఎస్పి క్యాంపులో అనేక క్వార్టర్స్ ఖాళీగా ఉన్నాయని వాటిలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సొంత భవనం నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను వెంటనే చెల్లించి ఈఎస్ఐ ఆసుపత్రి డిస్పెన్సరీ కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ధర్నాలో సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవినాయక్, వినోద్ నాయక్, జన్నయ్య, శ్రీను, దేవయ్య, ఈదయ్య పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం: భీమ్ భరత్

శంకర్‌పల్లి: ఏప్రిల్ 27: (వార్త మిర్రర్): చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పార్టీ కోసం కష్టపడ్డ వారికి ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్ అన్నారు. శనివారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భీమ్ భరత్ మాట్లాడుతూ శుక్రవారం కొంతమంది బిఆర్ఎస్ నాయకులను పార్టీలోకి తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విషయంలో మొన్న ప్రెస్ మీట్ నిర్వహించిన మండల ఉపాధ్యక్షుడు నసీరుద్దీన్, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, పలువురు నాయకులను పిలిచి సర్ది చెప్పడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలకు మండల, మున్సిపల్ నాయకులు ఎవ్వరు కూడా వ్యతిరేకం కాదని, అందరినీ సమన్వయంతో కలుపుకుంటూ పార్టీని ముందుకు తీసుకెళ్తాం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి, పిసిసి సెక్రెటరీ ఉదయ్ మోహన్ రెడ్డి, ఐఎన్ టియుసి జనరల్ సెక్రటరీ శేరి అనంతరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, మునిసిపల్ అధ్యక్షుడు ప్రకాష్, కౌన్సిలర్లు శ్రీనాథ్ గౌడ్, రాములు, సంతోష్, మాజీ సర్పంచ్ శ్రీధర్, నాయకులు వెంకట్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, రాజు గౌడ్, శంకర్, ప్రవీణ్ కుమార్, ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,




సుభాన్ రెడ్డి, రంగారెడ్డి, రాజిరెడ్డి, ఏ నరసింహారెడ్డి, పి నరసింహ రెడ్డి, నర్సింలు గౌడ్, విష్ణుకాంత్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమ్య రెడ్డి, నాగమణి, ప్రత్యూష రెడ్డి, పుష్పమ్మ, సుశీల, అమృత ఉన్నారు.

# అగ్నిప్రమాదం వలన ఇల్లు దగ్ధం అయి నష్టపోయిన బాధితులను పరామర్శించి, అండగా నిలబడిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు, ఏప్రిల్ 27, వార్త మిర్రర్, అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించి, తక్షణమే అధికారులకు ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆదే శించారు.. .బాధిత కుటుంబాలకు ని త్యావసర సరుకుల పంపిణీ..బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంది, ఇల్లు దగ్ధం అయినవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం శనివారం ఈరోజున ములుగు మండల కొత్తూరు గ్రామం నందు అగ్ని ప్రమాదం జరుగగా వెంటనే అగ్ని ప్రమాదం జరిగిన ప్రదేశానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు. అలాగే అశోక్ అగ్ని ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వెంటనే స్థలాన్ని పరిశీలించి అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన ఇండ్లు, సరుకులను పరిశీలించి సంబంధిత అధికారులకు వెంటనే నష్టాన్ని అంచనా వేసి నష్ట పరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన కస్తూరి నాగార్జున మరియు కస్తూరి ఐలేష్ గార్లను వారి కుటుంబాలను ఓదార్చి, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే పూర్తిగా దగ్ధం అయిన ఇండ్లను చూసి చలించి వారికి తన వంతు సహాయంగా నిత్యావసర సరుకులు అందించారు. అలాగే అగ్ని ప్రమాదంలో ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ద్వారా ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, ములుగు సహకార సంఘం అధ్యక్షులు బొక్క



సత్తిరెడ్డి, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బండి శ్రీనివాస్, నల్లెలభరత్ కుమార్, ములుగు మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు, ఎంపీటీసీ మావూరపు తిరుపతిరెడ్డి మరియు జిల్లా,మండల తదితర నాయకులు పాల్గొన్నారు.



# మతోన్మాద విచ్ఛిన్నకర శక్తులను ఓడించండి

## వాడవాడలా ఘనంగా మేడే అరుణ పతాకాలు ఆవిష్కరించాలి

నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా వాడవాడలా అరుణపతాకాలు ఆవిష్కరించి మతోన్మాద విచ్ఛిన్నకర బిజెపిని ఓడించడానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారుశనివారం దొడ్డి కొమురయ్య భవన్ లో సిఐటియు అనుబంధ సంఘాల మేడే సన్నాహక సమావేశం పట్టణ నాయకులు అద్దంకి నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో పెట్టుబడిదారుల, పాలకవర్గాల దోపిడీ అనిచివేతకు వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న హక్కులు కాపాడుకోవడం కోసం ,వర్గా ఐక్యత సాధించడం కోసం పోరాడుతున్న కార్మిక వర్గానికి జేజేలు అని అన్నారు. ఎనిమిది గంటల పని విధానం కోసం ఆనాడు జరిగిన పోరాటాన్ని నేటి బిజెపి ప్రభుత్వం కాలరాశి 12 గంటల పని విధానం తీసుకొస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ కులమత ప్రాంత వైశామ్యాలను సృష్టిస్తూ కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మే డే సందర్భంగా నల్గొండ పట్టణంలో ఉదయం 8 గంటల వరకు అన్ని యూనియన్ల జెండాలు ఆవిష్కరణ చేసుకొని అనంతరం పట్టణంలో జరిగే భారీ ప్రదర్శన లో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సలివోజు సైదాచారి వివిధ యూనియన్ల నాయకులు పల్లె నగేష్ ఔరేశు మారయ్య సల్ల యాదయ్య పేర్ల సంజీవ కత్తుల యాదయ్య బుర్ర లింగస్వామి వెల్గం ఆంజనేయులు భీమనపల్లి శంకర్ కట్ట శంకరయ్య లింగయ్య రవి తదితరులు పాల్గొన్నారు

# చట్టపరమైన భద్రత లేకనే బీసీ సామాజిక వర్గాల పై దాడులు

నల్లగొండ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థులు పాలకూరి రవి గౌడ్,రమాదేవి...నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి...చట్టపరమైన భద్రత లేని కారణం వలన బీసీ సామాజిక వర్గాల పై నిత్యం దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసిన నల్గొండ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థులు పాలకూరి రవి, పాలకూరి రమాదేవి.నల్గొండ పార్లమెంటు నుండి బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నల్గొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉన్న అభ్యర్థులు మాట్లాడుతూ..బీసీ సామాజిక వర్గాలకు చట్టపరమైన భద్రత లేని కారణం చేత కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఇలాంటి భౌతిక దాడులను అరికట్టాలంటే బీసీ సామాజిక వర్గాలలో చైతన్యం రావాలని మన ఓటు మనం వేసుకుంటేనే పార్లమెంట్లో మన గొంతు వినిపిస్తుందని నల్గొండ పార్లమెంటు నుండి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడడం జరిగిందని అన్నారు.వివిధ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్నటువంటి బీసీ సామాజిక వర్గాలను జెండాలు మోయిస్తూ తమ దగ్గర బానిసల్లాగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ప్రశ్నించినటువంటి కార్యకర్తలపై కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడడం జరుగుతుంది అని అన్నారు..ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి గడగోజు విజయ్, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దొరేపల్లి హరిశంకర్, పట్టణ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం యాదవ్,మాదగోని శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

## -పెద్దపల్లి పార్లమెంట్లో కాంగ్రెస్ కుటుంబ పాలన

## -పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికై బిఆర్ఎస్ ను గెలిపించండి



మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన అనంతరం ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయారని, మరలా పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన తనయుడు, పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య లు ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం నిర్వహించి, అనంతరం బిఆర్ఎస్ నాయకులు గాండ్ల సమ్మయ్య నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోని కాంగ్రెస్, బిజెపి పార్టీలుకు ఈ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, రెండు లక్షల ఉద్యోగాలు, మహిళలకు 2500 పెన్షన్, వితంతు పింఛన్ 4000, కళ్యాణ లక్ష్మి లక్షలు రూపాయలతో పాటు తులం బంగారం పథకాలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. కెసిఆర్ కుటుంబ పాలన అని విమర్శించిన కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ నియోజకవర్గంలో ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రస్తుత పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి టికెట్ ఇవ్వడం కుటుంబ పాలన, రాచరిక పాలన కాదని,పార్లమెంటు నియోజకవర్గంలో దళిత నాయకుడు లేరా అని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 40 వేల ఉద్యోగాలు ఇస్తానని ప్రాంత యువకులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చెన్నూరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 1658 కోట్ల చెన్నూరు ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ పార్టీ నిలిపివేసిందని ఆరోపించారు. కేంద్ర మంత్రులుగా పని చేసిన ఏ దళిత నాయకులు సంపాదించలేని వేల కోట్లు ఇదే కుటుంబం ఎలా సంపాదించారని వారి ఆస్తులను కాపాడుకోవడం కోసం రాజకీయాలని వాడుకుంటున్నారని,నియోజకవర్గంలోని ప్రజలను గాలికి వదిలేస్తున్నారని మండిపడ్డారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ సింగరేణి గనులను వేలం పాటలో పెట్టి ప్రైవేట్ సంస్థలకు అప్పచెబుతున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడాలంటే పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మీ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, గాండ్ల సమ్మయ్య ,మేడిపల్లి సంపత్, జె రవీందర్ లు పాల్గొన్నారు.

# మాటలకే పరిమితమైన కాంగ్రెస్

## కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాల వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి

## గ్యారెంటీ లేని 6 గ్యారెంటీలను నమ్మకండి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా .బోగ శ్రావణి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 27 జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ మరియు వెల్దుర్తి గ్రామాలలో స్థానిక గ్రామస్తులు, మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి సమావేశమయ్యారుఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాటలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమయ్యాయని, 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలు మోసం చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తింది. రైతులకు బోనస్ ఎక్కడ పోయిందని వివాహానికి తులం బంగారం ఎక్కడుందని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు గ్రహించాలని మోసం చేస్తున్న పార్టీని గెలిపించకుండా, కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నిజామాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు. మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నది అన్ని రంగాలలోనూ మహిళల సాధికారత కోసం మహిళలు స్వయంగా నిలదొక్కుకోవడం కోసం విశేషమైన కృషి చేస్తున్నది మహిళా స్వయం సహకార బృందాల సభ్యులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి చిత్తశుద్ధితో కష్టపడుతున్నది కేంద్ర ప్రభుత్వం మన నిజాంబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మహిళా సంఘాల ద్వారా మహిళలకు గత ఐదేళ్లలో రూ.6,382 కోట్ల రుణాల పంపిణీ జరిగింది.ప్రతి పేదింటి మహిళలకు సొంత ఇల్లు ఉండాలన్నది బీజేపీ ప్రభుత్వా లక్ష్యం, ఆ లక్ష్యం కోసం ఇప్పటిదాకా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, అరిగేల శ్రీకాంత్, శెట్టి రవి, కుసరి మహేష్, బొక్కల కిషన్, సంతోష్,బోగ నరేష్,రాగి నరేష్, బొమ్మెన శ్రీనివాస్ మరియు బిజెపి సీనియర్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బలపడుతున్న సిఐటియు

## -భారీగా చేరుతున్న యువ కార్మికులు

## -నిరంతరం కార్మిక సమస్యలపై పోరాటం

## -ఎస్సిఈయు రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి



మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల అనంతరం ఏరియా తోపాటు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బలపడుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శనివారం ఏరియాలోని కాసీపేట 2 గని పై యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు సాంబారు వెంకటస్వామి ఏరియా కార్యదర్శి ఆధ్వర్యంలో పలువురు కార్మికులు యూనియన్ లో చేరగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, కార్మికులకు యూనియన్ కండువాలు కప్పి, సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం యూనియన్ గని పిట్ కమిటీని ఎన్నుకొని, గని మేనేజర్ కు పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ, సిఐటియు గత కొంతకాలంగా సొంతింటి కలపై కార్మికులకు అవగాహన కల్పిస్తూ, పోరాటం చేస్తూ, చివరకు ప్రభుత్వం చేత సైతం ప్రకటన చేసే విధంగా కృషి చేసిందని గుర్తు చేశారు. కార్మికుల సమస్యలపై సిఐటియు పోరాటంతో పాటు ఇతర అంశాలపై కార్మికులకు కల్పిస్తున్న అవగాహనను గమనించి, పలువురు కార్మికులు గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సింగరేణి వ్యాప్తంగా కార్మికులు యూనియన్ లో చేరుతున్నారని తెలిపారు. జరిగిన గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం యాజమాన్యం ఇవ్వకపోవడంతో పలు కార్మిక సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని, వెంటనే గెలిచిన యూనియన్ కు గుర్తింపు పత్రం ఇవ్వాలని లేనిపక్షంలో అన్ని యూనియన్లతో చర్చలు నిర్వహించి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా సిఐటియు చేస్తున్న పోరాటాలన్ని నేడు ఒక్కొక్కటిగా పరిష్కారానికి ముందుకు వస్తున్నాయని కార్మికులు గమనించాలని కోరారు. యువ కార్మికులు సిఐటియులో భారీగా చేరుతున్నారని వివిధ ఏరియాల్లో శిక్షణ తరగతులను సైతం నిర్వహించి, వారిని మరింత చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. సందర్భం గని కార్మికులు జీవన్ గుర్రాల.మహేష్, అల్లి రమేష్, డి కుమార్, జి శివ, విద్యాసాగర్, శివ యూనియన్లో చేరగా, వారికి యూనియన్ లోకి ఆహ్వానించారు.అనంతరం యూనియన్ గని నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. గని నూతన పిట్ కార్యదర్శి గా బుద్దె సురేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శిగా దనిశెట్టి సురేష్, ఆర్గనైజర్ గా విద్యాసాగర్, కోశాధికారి గా అనిల్, షిఫ్ట్ ఇంచార్జీ లుగా నామాని సురేష్, పంబాల హనుమంతు, కనకం రమేష్, సేఫ్టీ సభ్యులుగా నాగరాజు, శివకుమార్, రాజ్ కుమార్, నరసయ్య, రమేష్, మహేష్ లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సీనియర్ నాయకులు అలవాల సంజీవ్, ఆర్గనైజర్లు భేతి భరత్, కల్వల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నిస్తున బిజెపిని

# అన్ని వర్గాల ప్రజలు ఓడించాలి డిహెచ్పిఎస్ రాష్ట ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్



మిర్యాలగూడ, ఏప్రిల్ 27:-( వార్త మిర్రర్) బలహీన వర్గాల బద్ధ శత్రువుగా నిలిచిన మతోన్మాద బీజేపీ ని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యమని డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) మిర్యాలగూడలో వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడుతూకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిది నియంతృత్వ, నిరంకుశ, మతతత్వ పాలనని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్తంతో రాసిన భారత రా జ్యాంగాన్ని అహంకారంతో మార్చడానికి ప్రయత్నిస్తు న్నారని అయన మండిపడ్డారు. మోదీ తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. మోదీ సర్కార్ మహిళలను అణిచివేసేవారిని, రేపిస్టులను కాపాడుతున్నదన్నారు . ఎలక్టోరల్ బాండ్లతో వ్యాపారులను దోచుకుంటున్నదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని ఈడీ, సీబీఐ ఏజెన్సీలతో బెదిరిస్తున్నదన్నారు. ప్రజలు ఎన్ను కున్న ప్రభుత్వాలను ధనబలంతో కుల్చేస్తున్నదన్నారు. నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులు కష్టాలు పడుతుంటే ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందని తప్పుడు లెక్కలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతోందన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో దేశం ప్రమాదకర సుడి గుండంలో చిక్కుకుపోయిందని చెప్పడానికి సందేహంలేదని అనిల్ కుమార్ విమర్శించారు. మహిళల హక్కులను కాలరాస్తున్నరన్నారు దేశంలోని మహిళల హక్కులను మోదీ సర్కారు కాల రాస్తున్నదని ఆరోపించారు. మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు బాధితుల పక్షాన బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందన్నారు. పైగా మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో బీజేపీ నేతలే చెబుతారన్నారు. మహిళలు ఎవరిని ప్రేమించాలో, ఎవరిని పెండ్లి చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు కూడా మహిళలకు లేకుండా చేశారని వివరించారు. ఇలాంటి సమయంలోనూ మౌనంగా ఎందుకు ఉండాలని ప్రజలు మేల్కొనడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. ఈ రోజు దేశమంతటా ఎన్నికలనే గొప్ప యుద్ధం జరుగుతున్నదని ఈ యుద్ధంలో ఓ వైపు ప్రజలను ఏకం చేస్తూ వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టే వారుంటే మరోవైపు ప్రజల దృష్టి మళ్లించి బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఓటే ఈ యుద్ధంలో ఏ పక్షం గెలుస్తుందో నిర్ణయిస్తుంది. దేశం పట్ల గురుతరమైన బాధ్యతతో సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు. దేశం నిరుద్యోగం, పేదరికంతో అల్లాడుతుంటే ప్రధాని తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాల కోసం విధానాలు రూపొందిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల చెమట, శ్రమతో నిర్మించిన దేశ ఆస్తులను మోదీ తన బిలియనీర్ స్నేహితులకు అప్పగిస్తున్నారని అన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే సీఏఏ వంటి చట్టాలు తెచ్చారని అనిల్ కుమార్ విమర్శించారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు సిపిఐ నియోజవర్గ ఇన్చార్జ్, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి డి లింగానాయక్, మండల సిపిఐ కార్యదర్శులు ఎండి సయీద్, జిల్లా యాదగిరి, జిల్లా సుధీర్, మామిడాల మార్తమ్మ, రామలింగం, పోలేపల్లి సైదులు, సుధాకర్ పాల్గొన్నారు

## నందిని భట్టి విక్రమార్కను మర్యాద పూర్వకంగా కలిసిన మహంతి అర్జున్



మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని భట్టి విక్రమార్క ను శనివారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంతి అర్జున్ కుమార్ హైదరాబాద్ ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెతో సమావే శమ య్యారు. ఈ సందర్భంగా నందిని భట్టి విక్రమార్క మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ నా య కులు, కార్యకర్తలు ప్రణాళిక బద్దంగా పని చేయాలని, రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలా ప్రచారం నిర్వహించాలని,దేశానికి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా టీంలుగా ఏర్పడి, ప్రచారం చేయాలని సలహా సైతం అందజేశారన్నారు. నందిని భట్టి విక్రమార్క సూచించిన సలహా మేరకు యువజన కాంగ్రెస్ ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటుందని అర్జున్ స్పష్టం చేశారు.

# నేతన్నల ఆత్మహత్యలపై రాజకీయాలా ?

## ప్రభుత్వం విడుదల చేసిన నిధులు కార్మికులకు చేరాలి... ప్రభుత్వం నేతన్నలకు నిరంతర పని కల్పించాలి

## బతుకమ్మ చీరల అవకతవకలపై జుడీషియల్ విచారణ జరిపించాలి

## దాసు సురేశ్ , అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి..45 రోజుల వ్యవధిలో ఐదుగురు నేతన్నలు బలవన్మరణాల పాలవ్వడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేసారు..గత నెల రోజులుగా సిరిసిల్లలో వరుసగా కొనసాగుతున్న నేతన్నల బలవన్మరణాలపై (ఐదుగురు చేనేత కార్మికులు )ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించకపోవడం తీవ్ర విచారకరమని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. ఆత్మహత్యలకు కారణమవుతున్న బకాయి నిధుల చెల్లింపులు, సరైన సమయంలో ఆర్డర్లు లేకపోవడం వలన నేత కార్మిక , వస్త్ర ఉత్పత్తి వ్యవస్థ తీవ్ర ఆందోళనలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వానికి గుర్తుచేశారు. నేతపరిశ్రమలో ఆర్థిక అవకతవకలను ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో జ్యూడిషల్ ఎంక్వైరీ చేయించాలని దాసు సురేశ్ ప్రభుత్వాన్ని కోరారు..ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలు బకాయిలను విడుదల చేసినా నిధులు కార్మిక కుటుంబాలకు చేరకుండా వ్యాపారులు,దళారుల మధ్యనే కేంద్రీకృతమై నేతన్న కష్టాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయనీ , పనిలేక ఆర్థిక ఇబ్బందులతో నేతన్నలు గతిలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.. సిరిసిల్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి ఎక్సుర్ట్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.. ఆత్మహత్యలను నివారించడానికి సిరిసిల్ల నేతన్నల కుటుంబాలకు హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరారు.. చనిపోయిన 5 గురు నేతన్నల కుటుంబాలకు ప్రభుత్వం పది లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.. మిగులు బకాయిల చెల్లింపు సమీకృత ప్రొక్యూర్మెంట్ విధానం ద్వారా సంవత్సరం నిండా పని కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన 400 మంది చేనేత కార్మికుల పక్షాన తాము అనేక పోరాటాలు నిర్వహించి నేతన్నల కుటుంబాలకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ఇప్పించిన విషయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తెరగాలన్నారు.. కొనసాగుతున్న నేతన్నల ఆత్మహత్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలనీ, నివారణ మార్గాలను వెంటనే అన్వేషించాలని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసురేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. బాధిత కుటుంబాలకు నిత్యావసరాలను అందజేయడంతో బాటు సమస్య పరిష్కార దిశగా మంగళవారం సిరిసిల్లలో క్షేత్ర స్థాయి పర్యటనను నిర్వహించి ఆత్మహత్య బాధిత కుటుంబాలను పరామర్శించనున్నామని దాసు సురేశ్ తెలిపారు..

# పార్టీలకు అతీతంగా బూర నర్సయ్య గౌడ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం

## భారతీయ జనతా పార్టీ ఓబీసీ మండల అధ్యక్షుడు: సుర్వి వెంకటేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో పార్టీలకు అతీతంగా బుర నర్సయ్య గౌడ్ ని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు, నారాయణపూర్ మండల ఓ.బి.సి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ప్రధాని మోడీ కేంద్ర సంక్షేమ పథకాలను, ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని తెలిపారు. దేశ భవిష్యత్తు కోసం,మోడీ మూడోసారి ప్రధాని కావాలని, దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రామాలయ నిర్మాణం తో దేశ ప్రజలు మోడీకి ఓటు వేసి భారతీయ జనతా పార్టీకి 400 ఎంపీ సీట్లు అందజేయాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు సంస్థాన్ నారాయణపురం మండల ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్



# బెజ్జంకిలో పట్టుబడ్డ నగదు

## ఫ్లయింగ్ స్క్వాడ్ టీం కి అప్పగించిన పోలీసులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలములో వివిధ ప్రదేశాల్లో సిద్దిపేట రూరల్ సి ఐ శ్రీను,బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి, తమ పోలీస్ సిబ్బందితో కలిసి ఎలెక్షన్ కోడ్ ఆమలలో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా శనివారం రోజున సాయంత్రం ఇద్దరి వక్తుల ఎలాంటి ఆధారాలు లేకుండా 1,06,140 రూపాయలు ఉండగా సీజ్ చేసి ఫ్లయింగ్ స్క్వాడ్ టీం కి అప్పగించమని సి ఐ,ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా రూరల్ సి ఐ శ్రీను,బెజ్జంకి ఎస్సై కృష్ణా రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం లోక్ సభ ఎన్నికల సందర్భంగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుంది 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకొని వెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.ఈ తనిఖీలలో బెజ్జంకి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు టిప్పర్లకు ఓవర్ లోడ్

**-నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఓసిపి యంత్రాంగం**

**-అన్ని విధాలుగా అన్ సహకరిస్తున్న ఓసిపి ప్రాజెక్ట్ అధికారి**

**-ఒక్కో టిప్పర్ లారీలో 8 నుంచి 10 టన్నుల బొగ్గు అధికం**

**-చోద్యంచూస్తున్న సింగరేణి అధికారులు**

**-పట్టించుకోని రవాణాశాఖ**




THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Govt Company)
ADMITTANCE SLIP WEIGHMENT AT MINE WB
W.BRIDGE, KKOC, MM

| | | | |
|---|---|---|---|
| Document No | 300010745997 | Doc Date | 24.04.2024 16:48 |
| Mine Grade | G13-CRR | | |
| From Mine | MM OC KKOC | To CHP | MM RKP CSP |
| Truck No | TS01UB5068 | Transporter Name | Kode Sai Sandeep |
| TareWeight (Ton) | 14.770 | GrossWeight(Ton) | 56.860 |
| Net Weight (Ton) | 42.090 | Trip Sheet No | 1109883803 |
| PO No | 7600009503 | Valid Upto | 11.09.2024 |
| Print Date | 24.04.2024 | Print Time | 16:48:38 |
| Remarks | | | |

మందమర్రి ఏప్రిల్ 27: వార్త మిర్రర్ ప్రతినిధి ఏరియాలోని కేకే ఓసీపీలో బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలలో నిబంధనలకు విరుద్ధంగా ఓవర్ లోడింగ్ తో బొగ్గును రవాణా చేస్తున్నారు. టిప్పర్ లారీ లోడ్ చేసినప్పుడు అధికంగా బొగ్గు లోడ్ వచ్చినచో స్థానిక డంపింగ్ యార్డ్ లో అధికంగా ఉన్న బొగ్గును డప్పు చేయాల్సి ఉండగా, ఓసీపీ యంత్రాంగం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లారీలలో ఓవర్ లోడ్ తోనే బొగ్గు రవాణా చేయడం జరుగుతుంది.ఓసిపి ప్రాజెక్ట్ అధికారి సహకారంతోనే టిప్పర్ లారీలకు ఓవర్ లోడింగ్ చేస్తున్నట్టు సమాచారం. బొగ్గు రవాణాకు సంబంధించి సింగరేణి వ్యాప్తంగా ఒక రక మైన నిబంధనలు అమలవుతుండగా ఏరియా అధికారులు మాత్రం కోల్ ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ కోసం ప్రత్యేక వెసులుబాటు కల్పిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. సింగరేణిలో ఎన్నడూ లేని విధంగా నిబంధనలకు విరుద్ధంగా టిప్పర్ లారీలో పరిమితికి మించి అధిక బొగ్గును లోడ్ చేసి, రవాణా చేస్తున్నారు.సాధారణంగా 14 టైర్ల టిప్పర్ లారీకి 30 టన్నుల వరకు బొగ్గు లోడింగ్ చేసేందుకు అనుమతులు ఉండగా, అట్టి నిబంధనలను తుంగలో తొక్కి 35 నుండి 40 టన్నుల వరకు అదనంగా లోడును ఇస్తుండడం గమనార్హం. దీంతో బొగ్గు రవాణా చేసేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా కలదు .అయినప్పటికీ అధికారులు ధనార్జనే ధ్యేయంగా టిప్పర్ లారీలకు ఓవర్ లోడ్ బొగ్గును అందిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.కాంట్రాక్టర్లు అధిక లోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్న, బిల్లులు చెల్లించేటప్పుడు, సమీక్ష సమావేశాలప్పుడు లారీల ట్రిప్పులకు, వచ్చిన టన్నేజి లకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సింగరేణి ఉన్నత అధికారులు,అడిట్ అధికారులు గుర్తించకపోవడం గమనార్హంనిబంధనలు బేఖాతరుసింగరేణి సంస్థ వెలికితీసే బొగ్గులో అత్యధిక శాతం థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుండగా, మిగిలిన బొగ్గు టెండర్ ప్రక్రియ ద్వారా ప్రైవేట్ కర్మాగారాలకు సరఫరా చేస్తుంటారు.బొగ్గును రోడ్డు మార్గం ద్వారా రవాణా చేసేందుకు ప్రత్యేకంగా కోల్ కాంట్రాక్టర్ లను యాజమాన్యం టెండర్ లు పిలిచి, బొగ్గు రవాణా చేసేందుకు కాంట్రాక్టర్లకు ఇస్తుంది. టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సింగరేణి,ప్రభుత్వ నిబంధనల ప్రకారం బొగ్గును రవాణా చేయవలసి ఉంటుంది. ఈ మేరకు 14.3 టన్నుల బరువు ఉండే 14 టైర్ల టిప్పర్ లారీలో బొగ్గుతో కలుపుకొని 42 టన్నుల బరువు, 15.916 టన్నుల బరువు ఉండే 16 టైర్ల టిప్పర్ లారీలో బొగ్గుతో కలుపుకొని 47.5 టన్నుల బరువుతో రవాణా చేయాల్సి ఉంటుంది. అవసరమైతే మరో రెండు టన్నుల బొగ్గును అధికంగా రవాణా చేసుకునే వెసులుబాటు సైతం కలదు. ఈ లెక్కన 14 టైర్ల టిప్పర్ లారీలో 31 టన్నుల బొగ్గును కలుపుకొని లారీ మొత్తం బరువు 45 టన్నులు, 16 టైర్ల టిప్పర్ లారీ లో 34 టన్నుల బొగ్గును కలుపుకొని మొత్తం బరువు 50 టన్నులు వరకు వెయిటేజ్ తో బొగ్గును రవాణా చేయాల్సి ఉంటుంది. కానీ కేకే ఓసిపి నుండి బొగ్గును సరఫరా చేసే టిప్పర్ లారీలు నిబంధనలకు విరుద్ధంగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ కు లబ్ధి చేకూర్చేందుకే అధిక లోడుతో బొగ్గును రవాణా చేస్తున్నారని ఆరోపణలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. కేకే ఓసిపి నుండి ప్రతీ రోజు ఆర్కేపి సిహెచ్పి కి బొగ్గు రవాణా చేసేందుకు టెండరు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ బొగ్గును టిప్పర్ లారీల ద్వారా పరిమితికి మించి రవాణా చేస్తున్నట్లు తెలియవచ్చింది.16 టైర్ల టిప్పర్ లారీలో 40 టన్నుల బొగ్గు,అనగా టిప్పర్ బరువుతో కలుపుకొని 56 టన్నులతో రవాణా చేస్తుండగా, 14 టైర్ల టిప్పర్లో 41 టన్నుల బొగ్గుతో టిప్పర్ బరువుతో కలుపుకొని 55 టన్నులతో రవాణా చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక్కో టిప్పర్ లారీలో సుమారు 6 టన్నుల నుంచి 10 టన్నుల వరకు అధికంగా బొగ్గును లోడ్ చేసి, రవాణా చేస్తున్నారు కాంట్రాక్టర్ లబ్ధి చేకూర్చేందుకేఏరియాలోని మిగిలిన గనులు,ఓసిపి నుండి నిబంధనల ప్రకారమే బొగ్గు రవాణా జరుగుతుండగా కేకే ఓసీపీలో మాత్రమే అధికారుల అండదండలతో సదరు కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా అధిక లోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్నాడని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇతర గనులు, ఓసిపి లో నుండి బొగ్గు తరలించే టిప్పర్ లారీలో ఒక్క టన్ను బొగ్గు ఎక్కువ ఉన్నా,సదరు వాహనాన్ని తిరిగి పంపించి,ఎక్కు వగా ఉన్న బొగ్గును అన్లోడ్ చేసి,మళ్లీ వే బ్రిడ్జి వద్ద కాంటా వేశాకే రవాణాకు అనుమతి ఇస్తుండగా, కేకే ఓసిపి లో మాత్రమే అధికారులతో బొగ్గు రవాణా జరుగుతుండటంతో ఈ వ్యవహారంలో సింగరేణి అధికారుల హస్తం ఏమైనా ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అధికలోడ్ తో బొగ్గు రవాణా జరుగుతుండగా రవాణా శాఖ అధికారులు సైతం తనిఖీలు నిర్వహించకుండా కాంట్రాక్టర్ కొమ్ముకాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా సింగరేణి ఉన్నత అధికారులు, రవాణా శాఖ అధికారులు స్పందించి, ఈ వ్యవహారంపై తగు విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా అధికలోడ్ తో బొగ్గును రవాణా చేస్తున్న కాంట్రాక్టర్ పై, అతనికి సహకరిస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# ఈతకు వెళ్లి తండ్రి కొడుకులు మృతి

**మృతదేహాల వద్ద నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలో శుభకార్యానికి బందువుల ఇంటికి వచ్చి పిల్లల సరదా కోసం ఈత నేర్పేందుకు వెళ్లిన తండ్రి కొడుకులు మృత్యువాత పడటం బందువుల ఇంట కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి .ఆత్మకూరు (యం) మండలం రాయిపల్లికి చెందిన ఎం మండలం రాయిపల్లి గ్రామానికి చెందిన బోడ నరేష్ (42), సాయికుమార్ (11)మోటకొండూరు మండలంలోని చాడ లో సమీప బందువుల ఇంట్లో జరిగే ఎల్లమ్మ పండుగకు హాజరై మధ్యాహ్నం సమయంలో పిల్లలకు ఈత నేర్పించే క్రమంలో ప్రమాదవశాత్తు తండ్రి కొడుకులు మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్నా ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్యగారు వారి మృతదేహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు.. వారి కుటుంబ సభ్యుల ను ఓదార్చారు.సంఘటన ఎలా జరిగిందో తెలుసుకోని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు.వారికి అండగా ఉంటామన్నారు..



## ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 27 వార్త మిర్రర్:కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చింతకుంట్ల,చిన్న ఆడిసర్లపల్లి పల్లి గ్రామాలలో నుండి సుమారు 60 కుటుంబాలుఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించిన దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి %ఽ% పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బలపరిచిన నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి, దేశంలో నల్గొండ పార్లమెంట్ అగ్రస్థానంలో మెజార్టీ వచ్చేలా పని చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,జెడ్పిటీసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడావత్ మంగ్యా నాయక్,పెద్దిశెట్టి సుధాకర్, బొడ్డుపల్లి సైదులు,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,ఎంపిటిసి సుమలత భాస్కర్,రావుల వెంకటయ్య,శవ్వ శ్రీనయ్య,ముచ్చర్ల రాజయ్య,శవ్వ చిన్న వెంకటయ్య, అబ్బనమోని వెంకటయ్య, పోషమోని శ్రీను,కుంభం రామకృష్ణ,కూర సాలయ్య,పెద్ద ఎల్లయ్య,భూతరాజు లింగయ్య, గాధగోని నరేష్,గుండాల రాజేష్,నీలం దేవేందర్ పాల్గొన్నారు.

# చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ప్రచారం



చింతపల్లి, వార్త మిర్రర్ ఏప్రిల్ 27చింతపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు ఇంటింటి ప్రచారం నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి. చింతపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించి, మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలను నెరవేర్చి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ఆయన అన్నారు. ఇద్దరు మంత్రులు ఉండి కూడా రైతులకు ఏం చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి చేసిన అభివృద్ధిని చూసి ఎంతోమంది పార్టీలో చేరుతున్నారని, నల్లగొండ గడ్డపై బిజెపి జెండా ఎగడం ఖాయమని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్ లాంటి పదవులు ఇచ్చి గౌరవించిన వ్యక్తి నరేంద్ర మోడీ అని గుర్తు చేశారు. ఎన్నికల్లో అంబేద్కర్ నిలబెట్టి ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని, రాజ్యాంగం రాసిన అంబేద్కర్ తిరిగి వచ్చినా రాజ్యాంగం మార్చేది లేదని ఆయన తెలిపారు. అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇవ్వకుండా అవమానించి నెహ్రూకు అవార్డు ఇచ్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఓటర్లను చైతన్యపరిచారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి తన సాయశక్తులా కృషి చేస్తారని, అన్నారు కార్యకర్తలు నరేంద్ర మోడీ పాలనలో ప్రజలకు చేరిన సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించి చైతన్య పరచాలని ఆయన కార్యకర్తలను కోరారు. అన్ని రంగాల్లో మోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కుల మత వర్ణ విభేదాలు లేకుండా పరిపాలన సాగిస్తున్నాడని దేశం సుభిక్షంగా ఉండాలంటే మోదీ ప్రధానిగా ఉండాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం, కలియుగ హరి హర క్షేత్రంలో లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు .లాలునాయక్ , భాజపా మండల అధ్యక్షుడు . శివర్ల.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, కురంపల్లి ఎంపిటిసి ఎగిరిశెట్టి అనిత, బిజెపి నాయకులు, ఎన్నం శేఖర్, మోర వెంకటరమణ, నాళ్ళ శివకుమార్, కుకుడపు రామకృష్ణ వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఉన్నారు.

# మాల్ లో లౌక్యశ్రీ హాస్పిటల్ ప్రారంభం



## ఎమ్మెల్యే బాలునాయక్

చింతపల్లి వార్తా మిర్రర్ ఏప్రిల్ 27 చింతపల్లి మండలం గోడకొండ్ల , మాల్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన లౌక్య హాస్పిటల్ ను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్.బాలు నాయక్ శనివారం ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. లౌక్య శ్రీ హాస్పిటల్ యజమాన్యం ,సిబ్బంది ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ రాజేష్ డాక్టర్ లౌకేశ్రి మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో తరచు ప్రజలు రకరకాల వ్యాధులు బిపి, షుగర్, క్యాన్సర్ లతో బాధపడుతున్నారని, వాటి భారీ నుంచి కాపాడు కోవడానికి వైద్య పరంగా అతి తక్కువ ధరలో వైద్యం అందులో అందుబాటులోకి తీసుకురావాలని ఉద్దేశంతో లౌక్యశ్రీ తల్లి పిల్లల ఆసుపత్రిని ప్రారంభించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్, డాక్టర్ లౌక్యశ్రీ, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29న డిండి, చందంపేట,నేరడుగొమ్ము మండలాల్లో రోడ్డు షోలు

**పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి**

**కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



దేవరకొండ ఏప్రిల్ 27 వార్త మిర్రర్ :::పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి రోడ్డు షో ను ఈనెల 29న డిండి, చందంపేట,నేరడుగొమ్ము మండలాల్లో నిర్వహించడం జరుగుతుంది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో డిండి, చందంపేట,నేరడుగొమ్ము మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతు డిండి, చందంపేట,నేరడుగొమ్ము మండలాల్లో జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు అని ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి పిలుపునిచ్చారు.నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు అని అన్నారు.గేట్లు ఎత్తిన అంటే... ఎత్తల్సింది పార్టీ గేట్లు కాదు... ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి అని తెలిపారు.రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు అని అన్నారు.ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు.వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని... మాట తప్పారు.కాంగ్రెస్ మోసాలపై పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి ఆయన పిలుపునిచ్చారు .ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి అని కోరారు.నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు అని అన్నారు.విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు ఆయన అన్నారు.కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు... ఎటూ పోయింది స్కూటీ అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్ రావు,లోకసాని తిరపతయ్య,ఎంపీపీ సలహాదారుడు మాధవరం జనార్ధన్ రావు,మాజీ ఎంపీపీ ఏర్పుల గోవింద్ యాదవ్,బిఆర్ఎస్ నాయకులు యాసాని రాజవర్ధన్ రెడ్డి,బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,ముక్కమల్ల బాలయ్య,జర్పుల లోక్య నాయక్,అరేకంటి రాములు,కేతావత్ రవీందర్,రమావత్ మోహన్ కృష్ణ,గోసుల శివ,గొడుగు వెంకటయ్య, ఉప్పుగంటి ప్రశాంత్ రావు,ముత్యాల రవి,వెంకటయ్య,సత్యనారాయణ,తదితరులు ఉన్నారు.




# సమాజసేవే సంజీవని లక్ష్యం::డాక్టర్ కృష్ణ

దేవరకొండ ఏప్రిల్ 27 వార్త మిర్రర్ :దేవరకొండ పట్టణంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో నిర్మించిన సంజీవని ఆసుపత్రి యాజమాన్యం సేవ నిరథితో గత కొద్ది కాలంగా ఎంతో మంది పేద గర్భిణీ మహిళలకు ఉచితంగా కాన్పులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈరోజు సైదాబాద్ కు చెందిన చినిపిలి మౌనిక ఇద్దరు కవలపిల్లలకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడం ఎట్ల తల్లిదండ్రులు, బంధువులు డా. కృష్ణను అభినందిస్తూ తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్యులు డా. కృష్ణ మాట్లాడుతూ పేదవాడికి ఆరోగ్యం అందని ద్రాక్షలా మారుతున్న కాలంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి ఈ ఆసుపత్రిలో ఉచితంగా కాన్పులు నిర్వహించడం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. అదేవిధంగా అత్యవసర వైద్యం కోసం దేవరకొండ ప్రాంతం నుండి హైద్రబాదుకు వెళ్ళే పేదలకు పూర్తిగా ఉచితంగా అంబులెన్సు సర్వీసు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఇక నుండి వెలకు వెల రూపాయలు వైద్యం కోసం ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా సాధారణ ఖర్చులతో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు సంజీవని ఆసుపత్రి కల్పిస్తుందని ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సేవా నిరతితో ప్రారంభించిన ఈ కార్యక్రమానికి తోటి వైద్యులు, యాజమాన్యం, వైద్య సిబ్బంది మద్దతు తెలుపు పేద ప్రజల పట్ల వారు చూపుతున్న ఔదార్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అంకూరి నరసింహ



దేవరకొండ ఏప్రిల్ 27 వార్త మిర్రర్ భారతీయ జనతా పార్టీలో అలుపెరుగని పోరాటం చేస్తున్న తూర్పు పల్లి గ్రామం భరతమాత ముద్దు బిడ్డ అంకూరి నరసింహ విద్యార్థి దశ నుంచే చురుకుగా ఏబీవీపీ లో కరుడుగట్టిన జాతీయవాదిగా ఎన్నో ఉద్యమాలు చేసి,ఏబీవీపీ నగర కార్యదర్శి గా మొదలైన ఆయన ప్రయాణం, బాగ్ ప్రముఖ్,గా ఏబీవీపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా, యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా, రాజకీయంలో అడుగుపెట్టి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గా వెనుకడుగు వేయకుండా, ముందు చూపే ధ్యేయంగా పార్టీకి తన సేవలను అందించారు. .తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల, దళితుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తు,నిరుద్యోగుల పక్షాన అనేక ఉద్యమాలు చేసి, ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేర వేర్చే విధంగా ఉద్యమాలు చేస్తానని మాట్లాడుతూ నన్ను బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నా ఎన్నికకు సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుజి. కిషన్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,కొండేటి శ్రీధర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,గంగిడి మనోహర్ రెడ్డి,ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తూటుపల్లి రవికుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు..

## ఆదిబట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ఇండ్లల్లో చోరీలు, హత్య కేసును చేదించిన పోలీసులు

### నిందితులను రిమాండ్ కు తరలింపు

వార్తమిర్రర్,ఆదిభట్ల, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 27శనివారం నాడు ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ డి. సునీత రెడ్డి హాజరై మాట్లాడుతూఒక నెల రోజులు గా ఎక్కువ మొత్తంలో రాచకొండ కమిషనరేట్ పరిధిలో దొంగతనం కేసులే నమోదు అవుతున్నాయన్నారు. ఎండాకాలం కారణంగా రాత్రుల్లో మేడ మీద పడుకోవడం, ఇంటి బయట, ఆరుబయట పడుకోవడం తో దొంగతనాలు ఈ మధ్యకాలంలో ఎక్కువ అయ్యాయని ఆమె అన్నారు.గత నెల రోజుల నుండి దొంగతనం కేసులు ఎక్కువ నమోదు అవుతుండడంతో ఆదిబట్ల పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక క్రైమ్ టిమ్ ను ఏర్పాటు చేసామని తెలిపారు.అక్కడ దొరికిన చిన్న ఆధారంతో కేసును దర్యాప్తు చేస్తూ,13 చోట్ల నిషితంగా పరిశీలిస్తే ఆ క్రైమ్ టీం విజయవంతంగా కేసు ను చేదించారని డిసిపి తెలిపారు. నేరస్తుడు ముద్దంగి భీమేష్, క్రీ.శే తిరుపతయ్య, వయసు 23 సంవత్సరాలు,వృత్తి. కూలీ పని,వడ్డెర కులస్తుడు,జన్నారం గ్రామం,మరికల్ మండలం ,మహబూబ్ నాగర్ జిల్లా చిన్నతనంలో తల్లిదండ్రులు చనిపోవడంతో వ్యసనాలను అలవాటు పడి దొంగతనాలకు అలవాటు పడిన నేరస్తుడు ముందుగా బైకులు దొంగతనం చేసి దాంతో రెక్కి నిర్వహించే ఒక ప్రాంతానికి వెళ్లి తాళం వేసిన ఇళ్లను ఎంచుకొని , ఎవరికి దొరకకుండా చేతులకు గ్లౌజులు వేసుకొని ఇనుప కడ్డీతో మెయిన్ డోర్ బెడ్ రూమ్ తలాలు పగలగొట్టి స్క్రూ డ్రైవర్ తో బీరువాలు తెరిచి దొంగతనాలకు పాల్పడతాడు. ఇప్పటివరకు అతనిపై షాద్ నగర్, జడ్చర్ల, కల్వకుర్తి,మహబూబ్ నగర్, అఫ్జల్గంజ్ పోలీస్ స్టేషన్లో 20 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.9 అక్టోబర్ 23లో జైలు నుండి విడుదలై నాంపల్లి లో బైక్ దొంగతనం చేసి దాంతో ఆదిభట్ల,ఇబ్రహీంపట్నం, హయత్ నగర్, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడ్డాడు.ఏసీపి కేపీవీ రాజు, ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై కృష్ణయ్య హెడ్ కానిస్టేబుల్ గిరిబాబు, కానిస్టేబుల్ లో కృష్ణ,రవీందర్,ఉపేందర్ శివచంద్ర,సంతోష్ ల ప్రత్యేక టీం ఈ నేరస్తున్ని పట్టుకొని 296.16 గ్రాముల బంగారం, రెండు కేజీల వెండి, 58 వేల నగదు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు.నేరస్తుడు కామారెడ్డి లో ఉన్న సోదరి,బావ లను కలసి వాళ్ల సహాయంతో ముత్తూట్ ఫైనాన్స్, ఫెడరల్ బ్యాంక్,బజాజ్ ఫైనాన్స్ లలో తన బావ ఆధార్ కార్డు పై నగలు ఆభరణాలు తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులు వాడుకునేవాడు.పోలీసులు పట్టుకోగానే వెంటనే తన దగ్గర ఉన్న బ్లేడ్ తో చేతుల పై, గొంతు పై కట్ చేసుకోవడం వంటివి నేరస్థుడు చేసేవాడని డిసిపి అన్నారు.ఆదిబట్ల పోలుసులు ఎంతో కష్టపడి పట్టుకున్నారు. ఈ సందర్భంగా క్రైమ్ టీం మొత్తాన్ని డీసీపీ అభినందించారు.మరొక హత్య కేసు వివరాలు డిసిపి సునీత రెడ్డి వెల్లడిస్తూ 18 ఏప్రిల్ రోజు బాలాపూర్ మండలం,నాదర్ గుల్ గ్రామంలో 76 ఏండ్ల వృద్ధ మహిళా అనుమానస్పదంగా చనిపోయింది.ఆమె నోట్లో నుండి రక్తం కారడం,గొంతు మీద మరకలు ఉండడం జరిగింది. తన పిల్లలు హైదరాబాద్ లో ఉంటారు.నాదల్ గుల్ లో ఫార్మ్ హౌస్ లో ఉంటుంది. నేరస్తుడు మృతురాలు చిన్న కూతురు రజని దగ్గర డ్రైవర్ గా పని చేస్తున్న రత్న అశోక్ రెడ్డి గా గుర్తించామని తెలిపారు.ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో యజమాని రజిని అమ్మ కళావతి ఒంటిపై ఎన్నో నగలు ఉండడం, ఆమె ఒంటరిగా ఉంటుందని తెలియడంతో ఆమె నగలపై ఆశపడి ఆమె వెంబడి తిరుగుతూ చివరికి 17.4.24 రోజున ఆమె చెప్పిన పనులు చేసి , అక్కడే భోజనం చేసి యాక్టివా బండి పై బయలుదేరి కొద్ది దూరం పరిసర ప్రాంతాల్లో ఎవరూ లేరని గమనించడంతో తిరిగి కళావతి దగ్గరికి వెళ్లి చేతి గాజులు గుంజుకోవడానికి ప్రయత్నించగా ఆమె తిరగబడడంతో మంచం మీద ఉన్న దుప్పటిని ముఖం మీద వేసి, ఒక చేతిని ముఖం మీద,రెండో చేతిని గొంతు మీద పెట్టి ఊపిరి ఆడకుండా చేసి ఆమెను చంపి, ఆరు బంగారు గాజులు మాత్రమే తీసుకొని అక్కడనుండి పారిపోయాడు.పలు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్లకు , వ్యసనాలకు అలవాటపడే నిందితుడు అశోక్ రెడ్డి నేరస్తుడ్జుగా మారారని డిసిపి తెలిపారు.ఆదిభట్ల ఎస్ఐ పి.రాజు కానిస్టేబుళ్లు సందీప్ శివచంద్ర సిసి ఫుటేజ్ ఆధారంగా చాకచక్యంగా నేరస్తున్ని పట్టుకున్నారని డీసీపీ తెలిపారు.ప్రజలకు పలు సూచనలు చేసిన డీసీపీ డీ.సునీత రెడ్డి వేసవి సెలవులు రావడంతో ప్రజలు పలు ప్రాంతాలకు వెళ్లడం,ఆరు బయట పడుకోవడం, మేడ మీద పడుకోవడం వంటివి చేయకూడదని , జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్తే చుట్టూ ప్రక్కల వారికి చెప్పడం, స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలపడం వంటివి చేస్తే దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.ఒంటరిగా ఉన్న మహిళలు తెలియని కొత్త వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, మాట్లాడడం వంటివి చేయకూడదని సూచించారు. అనంతరం దొంగతనం కేసు,హత్య కేసులను ఛేదించిన క్రైమ్ టీం పోలీసులకు డిసిపి రివార్డులను అందజేశారు.



## ఆచరణ కాని కూటమి పథకాలు

విశాఖపట్నం వార్త మిర్రర్ ఆడారి సోదరి రమా కుమారి, చంద్రబాబు కూటమి పార్టీలు పేరుతో రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేస్తున్నాడని, చంద్రబాబు అంటున్న సూపర్ సిక్స్ పథకాలు ఆచరణ కానివని యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి మండిపడ్డారు. జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ బల్లా లక్ష్మణరావు ఆధ్వర్యంలో బర్మా కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో రమాకుమారి పాల్గొన్నారు. రమా కుమారికి బర్మా కాలనీ ప్రజలు అడుగడుగునా పూలదండలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ 62 వార్డు ప్రజలు ఒక్కసారి ఆనంద్ కుమార్ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి గెలిపించినట్లయితే ఎన్నికైన ఏడాదిలోనే మీ వార్డు సమస్యలు పరిష్కరిస్తారని, పదవి కోసం ఆయన ఏనాడు పాకులాడ లేదని ప్రజల సంక్షేమమే ఆనంద్ ధ్యేయమని ఆమె తెలియజేశారు. ఇప్పటికే 62 వార్డులో ఉన్న చాలా సమస్యలు పరిష్కరించారని ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి పని పూర్తి చేస్తారని ఆమె అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కు, విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో వారిని గెలిపించాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు .ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బిశెట్టి గణేష్ ,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేర్వాల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నేరేడు గొమ్ము ఏప్రిల్ 27 వార్త మిర్రర్ :నేరేడు గొమ్ము మండలం పెద్దమనిగల్ సెక్టార్ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పేర్వాల గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా దేవరకొండ సిడిపిఓ ఖాతిజా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలను పూర్తి అయిన ప్రతి చిన్నారిని అంగన్వాడి కేంద్రానికి పంపాలని కోరారు. అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో ఒత్తిడి లేని విద్యను అందిస్తారని తెలిపారు. వారిలో' '6'అభివృద్ధిలకు అవసరమయ్యే ప్రీస్కూల్ మెటీరియల్తో పిల్లలను మానసిక శారీరక ఎదగడానికి వీటితోపాటు పోషకాహారం అందిస్తారని అంగన్వాడి విద్య ఆటపాటలతో విద్య అనే నినాదంతో ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శోభ, అంగన్వాడీ టీచర్స్ అరుణ,ప్రమీల, మహిత, సువార్త ,గ్రామంలోని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అడుగడుగునా మోసం

### ఘనంగా పార్టీ అవతరణ దినోత్సవం

### జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి ఏప్రిల్ 27తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమం నుండి మొదలుకుంటే నేటి వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణకు అడుగడుపనా మోసమే జరిగిందని జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ 23 వ ఆవిర్భావ దినిత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్ల బి ఆర్ ఎస్ కార్యాలయంలో శనివారం ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణను ఆంధ్రతో కలిపి మొదటి మోసానికి తెరతీసిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తొలిదశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చిచంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని గుర్తుచేశారు. పెద్దమనుషుల ఒప్పందం, ఫజల్ అలీ కమీషన్ సిఫారులు, 610 జిఓ ల అమలు చేయకుండా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ కోసం కేసీఆర్ ప్రారంబించి 14 సంవత్సరాలు మడమతిప్పని పోరాటంచేసి ప్రత్యేక రాష్టాన్ని సాధించారని అన్నారు. కెసిఆర్ ఉద్యమాన్ని నీరు గార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు పన్నిందని, ఉద్యమ పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేసిందని వివరించారు. కాంగ్రెస్ కుట్రలను చేదించి రాష్ట్రాన్ని సాదించిన కెసిఆర్ పదేండ్లతో అన్నిరంగాలతో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెట్టారని చెప్పారు. కాంగ్రెస్ అబద్దపు హామీలతో మోసపోయిన ప్రజలు నాలుగునెలల వ్యవదిలోనే కాంగ్రెస్ మోసాలను తిరిగి గుర్తించారని చెప్పారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడుగా వి ఆర్ ఎస్ పార్టీ తెలంగాణలో ఎల్లకాలం ఎదుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాదించనున్నామని అన్నారు. స్వార్ధ నాయుకులు ఒకరిద్దరు పోయినా బి ఆర్ ఎస్ వచ్చే నష్టమేమీలేదని వారు చరిత్రహీనులుగామిలిపోతాని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువనాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలకు సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి, ఎంపిపి కృపేష్, జెడ్ పి టి సి చిన్నోళ్ల జంగమ్మ, మండల పార్టీ అధ్యక్షలు చిలుకల బుగ్గరాములు, కిషన్ గౌడ్, రమేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షలు కొప్పు జంగయ్య, అల్వాల వెంకట్ రెడ్డి, పాశం దామోదర్, కళ్యాణ్ నాయక్, సీనియర్ నాయకులు జక్క రాంరెడ్డి, ఆకుల యాదగిరి, పోరెడ్డి నర్సింహ్మారెడ్డి, కందాడి లక్ష్మారెడ్డి, బూడిద రాంరెడ్డి, కోట వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి భాస్కరరెడ్డి, బుస్సు పుల్లా రెడ్డి, బహదూర్ నాయక్, గోవర్ధనం, రాజుగౌడ్, బాష్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల రిజర్వేషన్లపై వివాదాలు వద్దు

విశాఖపట్నం వార్త మిర్రర్ ముస్లింలకు అమలవుతున్న రిజర్వేషన్లపై వివాదాలు వద్దని వుడా మాజీ చైర్మన్, ఎమ్మెల్యే,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. ఎ. రహమాన్ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లింలకుఅమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లు మతపరమైనవి కావన్నారు. మతం స్వగతమని ముస్లింల్లో కొన్ని వర్గాలకు ఈ రిజర్వేషన్లుఅమలవుతున్నాయని అన్నారు.తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఈ రిజర్వేషన్లపై తన అభిప్రాయాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ముస్లింల రిజర్వేషన్లుతొలగిస్తామని చంద్రబాబు చెప్పగలరా అనిప్రశ్నించారు.ముఖ్యంగా కేంద్రంలో అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం తర్వాత ముస్లింల పట్ల కొంత ఉదాసీనత వ్యక్తమవుతోందని ఇది మంచి విధానం కాదన్నారు. కామన్ సివిల్ కోడ్ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు వెళ్లడం తగదన్నారు గల్ఫ్ దేశాల పర్యటనలో మోడీ ముస్లిం దేశాల నేతలతో చెట్టాపట్టా లేసుకుని తిరుగుతారని ఇండియా విషయానికి వచ్చేటప్పటికీ వ్యతిరేక భావనతో ఉంటారని అన్నారు.మతమేదైనా అందరంభారతీయులమేనని పేర్కొన్నారు. పాలకులు అందరి పట్ల సమన్యాయంతో ఉండాలని తెలిపారు.గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అన్నీ రంగాల్లోనూ అభివృద్ధి చెందిందని అభివృద్ధి సూచీలో 11 నుండి 4వ స్థానంకు చేరుకున్నట్లు చెప్పారు.సేవా రంగంలో ఎనిమిది నుండి ఒకటో స్థానంకు చేరుకున్నట్లు తెలిపారు.వ్యవసాయంలో 26నుండి 8వ స్థానానికి చేరుకొన్నట్లు తెలిపారు.పారిశ్రామిక అభివృద్ధిలో అద్వితీయమైన ప్రగతి సాధించినట్లు పేర్కొంటూ 2లక్షల 46 వేల కోట్లతో జగన్మోహన్ రెడ్డి హయాంలో పరిశ్రమలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. బస్సు యాత్ర తర్వాత రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పవనాలు బలంగా వీస్తున్నాయని పేర్కొన్నారు. తాము మళ్లీ అధికారాన్ని చేపట్టబోతున్నట్లు డాక్టర్ రహమాన్ చెప్పారు ఈ సమావేశంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు, షరీఫ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి బాబ్జి పాల్గొన్నారు.



# ఆర్. జి. క్రియేషన్స్ కొత్త మూవీ

విశాఖపట్నం వార్త మిర్రర్ డైరెక్టర్ రాము మాట్లాడుతూ కొత్త నటీనటులను ఎంపీక చేయడం జరుగుతుందన్నారు.లివిశాఖ పరిసర ప్రాంతాల్లో ఈ చిత్రం యొక్క షూటింగ్ జరుగునని తెలిపారు రాము గుడివాడ క్రిస్టియన్ బేనర్ పై డైరెక్టర్ రాము అధర్యంలో కొత్త సినిమా పోస్టల్ ప్రారంభం. దర్శకుడు గుడివాడ రాము వృత్తిపరంగా న్యాయవాది ఆయన 1998 నుండి తెలుగు సినీ పరిశ్రమలో గోస్ట్ మూవీస్ రైటర్ గా అసిస్టెంట్ డైరెక్టర్ గా చాలా సినిమాలకు పనిచేశారు దర్శకుడుగా వీరు, కే దగ్గర మెలికలు నేర్చుకొని ఇప్పుడు స్వయంగా ఆర్.జీ క్రియేషన్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థను స్థాపించి సినిమా రంగంలోకి అడుగు పెట్టారు. ఈ చిత్రానికి సంబంధించి ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు నూతన నటీ నటులను ఎంపిక చేయడం జరుగుతుందని చిత్ర దర్శకుడు రాము గుడివాడ తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన నూతన నటి నటులతో ప్రొడక్షన్ నెంబర్:1 చిత్రాన్ని నిర్మించడం జరుగుతుందని షూటింగ్ అంత విశాఖ పరిసర ప్రాంతంలోని జరుగుతుందని దర్శకుడు రాము గుడివాడ తెలిపారు. లవ్ అండ్ కామెడీ యాక్షన్ ఎంటర్టైనర్ గా సినిమా ఉంటుందని సింగిల్ షెడ్యూల్లో 30 రోజుల్లో సినిమాని పూర్తి చేస్తామని, అలాగే తన ప్రొడక్షన్ నెంబర్:2 చిత్రాన్ని కూడా త్వరలో ప్రారంభిస్తామని లవ్ %ఙ% యాక్షన్ ఎంటర్టైనర్ గా 60% వాస్తవ సంఘటనలు ఆధారంగా సినిమా ఉంటుందని దర్శకుడు రాము గుడివాడ తెలిపారు. ఎంపిక చేసిన నటీనటులకు వర్క్ షాప్ ఉంటుందని ఈ రెండు చిత్రాలు కథ ,స్క్రీన్ ప్లే, సంగీతం, ఆటలు, పాటలు,నిర్మాత, దర్శకత్వంతోనే నిర్వహిస్తున్నట్లు దర్శకుడు రాము గుడివాడ తెలిపారు. కళాకారుల దగ్గరుండి ఎటువంటి రుసుము గాని లావాదేవీలు చేయబోమని నిర్మాత డైరెక్టర్ అయిన రాము గుడివాడ వెల్లడించారు ఎవరికైనా ఆసక్తి ఉంటే ఈ కింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు 8297861904/ 9177314183



# ఘనంగా మదనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ వేడుకలు

చింతపల్లి, వార్తమిర్రర్ ఏప్రిల్ 27చింతపల్లి మండలం మదనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర, రథోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్. నరసింహ్మాస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయం పాలకవర్గం ఎమ్మెల్యే బాలు నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆధ్యాత్మిక చింతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. మదనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలని జాతరను సజావుగా జరుపుకోవాలని సూచించారు. మదనపురం గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ్మా యాదవ్ ,యువ నాయకులు బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగిటి. శ్రీనివాస్ యాదవ్, మండల అధ్యక్షుడు నాగభూషణం, ఎంపీపీ కొండూరు .భవాని పవన్ కుమార్, మదనపురం మాజీ ఉపసర్పంచ్ సలీం ,పుప్పాల లక్ష్మీనారాయణ, మాజీ జెడ్పిటిసి హరినాయక్, ఎండోమెంట్ అధికారులు , యోగానంద్ ,పురోహితులు సీతారాములు ,రవి ,శీను ,వివిధ గ్రామాలకు సంబంధించిన నాయకులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మదనాపురం గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



# వైజాగ్ ఎంపీ మళ్లీ వైసీపీలోకి

విశాఖపట్నం వార్త మిర్రర్ అది ప్రజలందరికీ అర్థమైంది. ఇప్పటికే విద్యాసంస్థల పేరుతో జరుగుతున్న అక్రమాలు, ఆక్రమణలనుకాపాడుకునేందుకు బంధుత్వాన్ని అడ్డుగా పెట్టుకుని బలవంతంగా సీటు దక్కించుకుని బరిలోకి దిగారు. స్వార్థ ప్రయత్నాలు ఎప్పుడూ నెరవేరవు. ఇది ప్రజాస్వామ్యం, ప్రజలు గమనిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారానే ప్రజలకు మంచి చెడులు తెలుసు. అందుకే ఈసారి వైజాగ్ ఎంపీ స్థానంవైసీ పీకేదక్కుతుందనిడప్పులు కొట్టుకుంటున్నారు. మెటుకుమిల్లి భరత్ కుటుంబం ఇప్పటి వరకు వైజాగ్లో 8 సార్లు పోటీ చేసింది. కేవలం 2 సార్లు మాత్రమే గెలిచింది. టీడీపీ ఆవిర్భావం తర్వాత మొత్తం 10 ఎన్నికలు జరిగితే మూడుసార్లు టీడీపీ గెలిచింది. వైజాగ్ టీడీపీకికంచుకోట కాదు. ఇలా చంద్రబాబు కబుర్లు చెప్పుకుంటూ తిరుగుతున్నారు.ఇప్పటికైనా నిజం తెలుసుకోండి. 1987 తర్వాత వైజాగ్ కార్పొరేషన్లో టీడీపీ గెలవలేదు. ఎందుకు ఈ తప్పుడు ప్రచారం? సోషల్ మీడియాలో ఫేక్ కబుర్లు అంటున్నారు. ఇప్పటికైనా నిజం చెప్పమన్నాడు చంద్ర బాబు లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో వైసీపీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ దూసుకుపోతున్నారు. ప్రతి నియోజకవర్గాన్ని టచ్ చేస్తున్నారు. ప్రతి ఇంటికి వెళుతున్నారు. ప్రజలందరూఆప్యాయంగా పలకరిస్తారు. వాళ్ళు

